ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 227 మంగళవారం 04 - 08 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 227 Tuesday 04 - 08 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

- పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ
- పదేళ్లలో మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారని విమర్శ
- అధికార లాంఛనాలతో గౌరవించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య



**వార్త సంధ్య, హైదరాబాద్, ఆగస్టు 03 :** తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని - మిగతా 2 లో



## పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో ప్రభుత్వం ఒత్తిడి అత్యంత బాధాకరం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడేవారన్న కేటీఆర్
- విద్యాశాఖలోని బెడ్స్ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారని వెల్లడి
- అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని మండిపాటు

**వార్త సంధ్య, హైదరాబాద్, ఆగస్టు 03 :** దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిందన్న ఆరోపణలు నిజమేనని - మిగతా 2 లో

## జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది




- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల వేడుకల్లో పాల్గొన్న పొన్నం ప్రభాకర్
- అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి
- జోగినులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని వెల్లడి

**వార్త సంధ్య, హైదరాబాద్, ఆగస్టు 03 :** లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జోగినుల కోసం కీలక ప్రకటనలు చేశారు. జోగినులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) జారీ చేయడంతో పాటు భవిష్యత్తులో వారికి - మిగతా 2 లో

## మునిగిపోతున్న తీరప్రాంత నగరాలు

- శాస్త్రవేత్తల అధ్యయనంలో ఆసక్తికర విషయాలు
- తీర నగరాలకు సముద్ర మట్టం పెరుగుదలతో పాటు నేల కుంగిపోతుండడం వల్ల ముప్పు
- తీర ప్రాంతంలో ఏటా 6 మి.మీ. సముద్ర మట్టం పెరుగుదల ప్రభావం
- భూగర్భ జలాల అధిక వినియోగం ప్రధాన కారణమని అధ్యయనం
- జకార్తాలో ఏడాదికి 13.7 మి.మీ. మేర నేల కుంగుబాటు
- బంగ్లాదేశ్, చైనా, ఇండోనేషియా వంటి దేశాల్లో అధిక ముప్పు
- స్వీడన్, ఫిన్‌లాండ్‌లో మాత్రమే పైకి లేస్తున్న భూమి

**వార్త సంధ్య, ఢిల్లీ, ఆగస్టు 03 :** సినిమాల్లో సముద్రం నగరాలను మింగేసే దృశ్యాలు చూస్తుంటాం. అవి కల్పిత కథలుగా అనిపించినా, ఇప్పుడు అదే దిశగా పరిస్థితులు మారుతున్నాయని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. వాతావరణ - మిగతా 2 లో




## బిహార్ బాంకీపుర్‌లో ప్రశాంత్ కిశోర్ ఘన విజయం



- బీజేపీ కంచుకోట బద్దలు
- నితిన్ నబీన్ రాజీనామా వల్ల ఖాళీ అయిన స్థానంలో ప్రశాంత్ కిశోర్ విజయం
- బీజేపీ కంచుకోటలో విరిసిన జన్ సురాజ్ జెండా
- బీజేపీ అభ్యర్థి రెండో స్థానానికి, ఆర్జేడీ మూడో స్థానానికి పరిమితం

**వార్త సంధ్య, ఢిల్లీ, ఆగస్టు 03 :** బిహార్‌లో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. స్వయానా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీన్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన స్థానంలోనే ఆ పార్టీ పరాజయం పాలైంది. నితిన్ నబీన్ రాజీనామాతో ఖాళీ అయిన బాంకీపుర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ పై గెలుపొందారు. ప్రశాంత్ కిషోర్ విజయంతో జన్ సురాజ్ పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకొని సంబరాలు జరుపుకున్నారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన బిహర్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. ప్రశాంత్ కిషోర్ విజయంతో ఆ పార్టీలో - మిగతా 2 లో

## సుప్రీంకోర్టులో జడ్జిల సంఖ్య పెంపు



- బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- సుప్రీంకోర్టు మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 34 నుంచి 38కు పెంచే బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- భారతీయ గణాంక సంస్థ బిల్లును కూడా సభలో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

**వార్త సంధ్య, ఢిల్లీ, ఆగస్టు 03 :** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే కీలక బిల్లుకు లోక్‌సభ - మిగతా 2 లో

## రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి



- బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- రైజింగ్ రాయలసీమ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ్
- ఈ ప్రాంతం నుంచి ఎంతో మంది సీఎంలు వచ్చారని వ్యాఖ్య
- రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని పిలుపు

**వార్త సంధ్య, అమరావతి, ఆగస్టు 03 :** కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయంలో సమర్థ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైజింగ్ రాయలసీమ' కార్యక్రమంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ - మిగతా 2 లో

## 2028 ఎన్నికలే లక్ష్యంగా ట్రంప్ కొత్త వ్యూహం



- రిపబ్లికన్ పార్టీపై పూర్తి ఆధిపత్యానికి ప్లాన్
- మరోసారి పోటీ చేస్తారా - మిగతా 2 లో

## అమరావతి ఐకానిక్ భవనాల నిర్మాణాలు గడువు ప్రకారం పూర్తి కావాలి

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ
- ఐకానిక్ భవనాల నిర్మాణ పనులు పురోగతిపై నారాయణ సమీక్షా సమావేశం
- నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయో అధికారుల నుంచి తెలుసుకున్న నారాయణ
- వర్షాల కారణంగా నిర్మాణ పనులు నిలిచిపో-కుండా చర్యలు తీసుకోవాలన్న మంత్రి



**వార్త సంధ్య, అమరావతి, ఆగస్టు 03 :** రాజధాని అమరావతి పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో కలిసి పనుల తీరుతెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమావేశంలో ఏడీసీఎల్ ఎండీ అభిషేక్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల్‌రెడ్డితో పాటు పలువురు చీఫ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. అమరావతి ల్యాండ్‌మార్క్‌లుగా నిలవనున్న అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ఏయే దశల్లో ఉన్నాయనే వివరాలను నారాయణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా నిర్మాణాలు నిలిచిపోకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ పనులను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరిం చారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారమే రాజధాని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్ట్ సంస్థలకు, అధికారులకు మంత్రి నారాయణ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## పొగాకు రైతులకు గుడ్ న్యూస్

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- పొగాకు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూత
- రైతుకు రూ. 50,000 వడ్డీలేని రుణం ప్రకటించిన కేంద్రం
- లో, ఆఫ్-స్టైల్ రకాలకు కేజీకి రూ. 10 రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకం
- వివిధ రకాల పొగాకుకు కనీస కొనుగోలు ధరల ఖరారు



**వార్త సంధ్య, అమరావతి, ఆగస్టు 03 :** పొగాకు రైతులకు ఊరటనిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాయి. ఈ వివరాలను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా సుమారు 45,000 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఈ ప్యాకేజీలో భాగంగా ప్రతి రైతుకు రూ. 50 వేల చొప్పున - మిగతా 2 లో

# సంపాదకీయం

## కలత పక్షులు

మనిషికీ, పక్షికీ, ఆమాటకొస్తే అన్ని ఇతర జీవులకూ మధ్య పరిమాణంలో, రూపంలో, శక్తియుక్తుల్లో పైకి కనిపించే తేడాలే తప్ప మనుగడతో ముడిపడిన మౌలికమైన తేడాలు లేవు. పక్షులనే తీసుకుంటే, మనిషి గుడిసె కట్టుకుంటే అవి గూడు కట్టుకుంటాయి; మనిషిలానే ఆహారాన్ని వెతుక్కుంటాయి, సంతానాన్ని కంటాయి, కంటికి రెప్పలా వాటిని కాపాడుకోవాలనుకుంటాయి. ఇతరేతర మైన తేడాలకు అతీతంగా ప్రతిజీవీ తన అస్తిత్వాన్ని నిలుపుకోడానికీ, తన పరంపరను కొనసాగించుకోడానికీ ప్రకృతి సమదృష్టితో చేసిన ఏర్పాటు అది. అందుకు ఏ జీవికి ఎంత తెలివి కావాలో అంత తెలివీ ప్రకృతి వాటికిచ్చింది. ఇందులో జీవవైవిధ్యమే తప్ప ఎక్కువ తక్కువలు లేవు. ఉదాహరణకు, మనిషి పక్షిలా ఎగరలేడు, కండబలంలో పెద్ద పులితో, సింహంతో పోటీ పడలేడు; అలాగే, మనిషి చేయగలిన పనులను అనేకమైన ఇతర జీవులూ చేయలేవు. కానీ, తెలివి వికటించిన మనిషి వివేకపు హద్దులు దాటి తనకు ఉనికినిచ్చిన ప్రకృతినే సవాలు చేస్తున్నాడు; ప్రకృతి ప్రణాళికలోనే వేలుపెడుతున్నాడు; తన స్థాయి మరచిప్రకృతిపైనే పైచేయిని చాటుతున్నాడు! దాని పర్యవసానాలు తన మనుగడకే ముప్పు తెస్తాయనే స్పృహ లేకుండా తన తెలివికి తనే తలకొరివి పెట్టుకుంటున్నాడు!ఒక అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పదకొండు వేల వలస పక్షుల రకాల్లో సగం అంతరించే ప్రమాదంలో ఉన్నాయి. మన దేశంలో స్థానికంగా ఉన్న ఇతర పక్షుల కన్నా, ఆర్కిటిక్ వంటి సుదూర ప్రాంతాలనుంచి ఎగిరొచ్చే వలస పక్షులుమరింత త్వరితగతిన క్షీణిస్తున్నాయి. దశాబ్దాలుగా పర్యావరణానికి జరుగుతున్న హానినలా ఉంచి, వలస పక్షుల గురించి తగిన అవగాహన లేమినీ, ఇతర కారణాలనూ ఈ అధ్యయనం దండగుచ్చింది.వలస పక్షులు ప్రపంచవ్యాప్తంగా జీవవైవిధ్య పరిరక్షణలో; క్రిమికీటక జనాభా నియంత్రణలో; విత్తనాలు వెదజల్లీ, పరాగ సంపర్కం ద్వారా మొక్కల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణ భిన్నత్వం ఉన్న వేర్వేరు ఖండాలలో సైతం ఆహార వ్యవస్థ దెబ్బతినకుండా సాయపడుతున్నాయి. అటువంటిది, సొంత మనుగడకే ముప్పు ముంచుకొస్తున్న పరిస్థితిలో వలస పక్షులు కలత పక్షులవుతున్నాయి. ప్రమాద స్థాయిని అంచనా వేయడానికి మనం దూరదూరాలకు ఎగిరి వెళ్ళనవసరం లేదు. మన నట్టింట ఉన్న కొల్లేరు సరసువైపు దృష్టి సారిస్తే చాలు.వలస పక్షుల శీతకాలపు విడిదిగా, మత్స్యసంపద నిండిన మంచినీటి కొలనుగా ప్రపంచ ప్రసిద్ధినొందిన కొల్లేటి సరస్సుపై ఉత్తరాసియా, సైబీరియా, తూర్పు యూరప్‌లనుంచి కొంగలు, బాతులు, నేల నెమళ్ళు పెద్దసంఖ్యలో వచ్చి వాలతాయి. క్రమంగా సరస్సు పరిధిలో చేపలు, రొయ్యల చెరువులు విస్తరించడం, రసాయనిక వ్యర్థాలు కలిసి నీరు కలుషితం కావడం, పూడిక పేరుకు పోవడం, ప్రకృతిసిద్ధమైన ఇతర కారణాలూ నీటి నాణ్యతనూ, పరిమాణాన్ని దెబ్బతీసి మత్స్యసంపదను హరించడంతో అతిథి పక్షులకు ఆహారమూ, ఆశ్రయమూ కరువవు తున్నాయి. వాటి సంఖ్యపై అది దుష్ప్రభావం చూపుతోంది.చెట్టూ చేమనే కాక, పక్షీ పామునూ కూడా పూజించి సహజీవనం చేసిన చరిత్ర మనిషిది. రెక్కబలమే ఇంధనంగా దిక్కులు ముడివేస్తూ వేలమైళ్ళ దూరాన్ని అవలీలగా తరించే పక్షిని తనకన్నా మిన్నగా గౌరవించిన ఘనతా అతనిది. వేటగాడు క్రౌంచపక్షుల జంటలో మగపక్షిని చంపి ఆడపక్షికి కలిగించిన శోకమే శ్లోకమై ఆదికావ్యమైన రామాయణమైంది. సీతనెత్తుకెడుతున్న రావణునితో పోరాడి గాయపడి, తనకా సమా చారమందించి కన్నుమూసిన జటాయువుపట్ల కృతజ్ఞతతో రాముడే స్వయంగా దానికి అంత్యక్రియలు జరిపిన అపురూప ఘట్టమూ రామాయణంలో ఉంది.భారతీయ వాఙ్మయంలో పక్షి భాగం కాని ఇతిహాస కావ్యాలే లేవు. భారతీయ దేవీదేవతల చేతుల్నే కాదు, గ్రీకు సహా ఇతర దేవతల హస్తాలనూ అలంకరించిన మహద్వైభవం పక్షిది. అటువంటిది, ప్రకృతిమార్గం విడిచి పెడమార్గం పట్టిన మనిషి, ఒకప్పటి తన ముంజేతి ముద్దులపక్షి మనుగడకే ముప్పుగా మారడం దారుణం. అలా తన మనుగడనే ప్రశ్నార్థకం చేసుకునే దిశగా పడుతున్న అడుగును ఎప్పటికి వెనక్కి తీసుకుంటాడో! సకల జీవులతో ఒకప్పటి తన చెలిమినీ, కూరిమినీ ఎప్పటికి పునరుద్ధించుకుంటాడో!!

## బిహార్ బాంకీపుర్‌లో ప్రశాంత్ కిశోర్ ఘన విజయం


మొదటిపేజీ తరువాయి - నెలకొన్న నైరాశ్యాన్ని ఈ తాజా ఫలితం పటాపంచలు చేసింది.ఉప ఎన్నికల ఫలితాలపై మాట్లాడిన ప్రశాంత్ కిషోర్ బాంకీపూర్ ప్రజలు బీజేపీ నాయకత్వానికి ఒక స్పష్టమైన సందేశాన్ని పంపారని చెప్పారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తి బిహార్‌ను పాలించడాన్ని ప్రజలు ఏమాత్రం కోరుకోవడం లేదని వెల్లడించారు. విద్యావ్యవస్థను మెరుగుపరిచి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, బిహార్ బిడ్డలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా చూసే ఒక మంచి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని వ్యవస్థలపై మాత్రమే అని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు."30 ఏళ్లుగా ఉన్న కంచుకోట కేవలం 30 రోజుల్లోనే కూలిపోయింది. బిహార్‌లో ఒక మంచి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయండి అని ప్రజలు బీజేపీ నాయకత్వానికి ఇస్తున్న సందేశం ఇది. నేర చరిత్ర ఉన్న వ్యక్తికి బిహార్ నాయకత్వాన్ని అప్పగించకండి. బిహార్‌లో విద్యావ్యవస్థ మెరుగుపడేలా, పిల్లలకు



ఉపాధి దొరికేలా, బిహార్ పిల్లలు కూలీ పనుల కోసం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా ఉండేందుకు ఒక మంచి వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయండి. మోదీని ప్రధానమంత్రిని చేయడంలో గుజరాత్ ప్రజలు ఎంతగా సహకరించారో బిహార్‌కు చెందిన 13 కోట్ల మంది ప్రజలు కూడా కళ్లు మూసుకుని మోదీజీకి ఓటు వేశారు. గుజరాత్‌పై మోదీకి ఎంతైతే శ్రద్ధ ఉందో, అందులో కొంతైనా బిహార్‌పై చూపించాలి. అన్ని సదుపాయాలు గుజరాత్ ప్రజలకు మాత్రమే దక్కితే, బిహార్ ప్రజలు ఎక్కడికి వెళతారు గుజరాత్ ప్రజలు లక్ష కోట్ల బుల్లెట్ రైలులో ప్రయాణిస్తారు. మాకు కనీసం ప్యాసింజర్ రైలు అయినా దక్కాలి కదా. నేను ఎమ్మెల్యే అయినంత మాత్రాన బాంకీపూర్ ఏమీ బెంగళూరుగా మారిపోదు. రాబోయే రెండు మూడు నెలల్లో ఇక్కడ మీకు కొంత మెరుగుదల కచ్చితంగా కనిపిస్తుంది."స్వతహాగా వ్యూహకర్త అయిన ప్రశాంత్ కిశోర్ తన వ్యూహాలకు మరింత పదును పెట్టారు. ప్రజలతో మమేకమవ్వడానికే అధిక ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో అధికార పార్టీలో ఉన్న విభేదాలు తనకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలీకృతమైన పీకే బీజేపీ కంచుకోటలో విజయం సాధించారు. 1995 నుంచి బాంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీకి కంచుకోటగా మారింది. అక్కడ జరిగిన ఎన్నికల్లో ప్రతిసారీ బీజేపీదే పూర్తి ఆధిపత్యం. అలాంటి కమలదళం కంచుకోటను ప్రశాంత్ కిషోర్ బద్దలుకొట్టారు.

## మునిగిపోతున్న తీరప్రాంత నగరాలు

మొదటిపేజీ తరువాయి - మార్పులతో సముద్ర మట్టం పెరగడం ఒక కారణమైతే, తీర ప్రాంతాల్లో నేల క్రమంగా కుంగిపోవడం మరో పెద్ద ముప్పుగా మారిందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ రెండు కారణాల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది.'టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ మ్యూనిచ్' (టీయూఎం), టులేన్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది. తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు సగటున ఏడాదికి 6 మిల్లీమీటర్ల మేర సముద్ర మట్టం పెరుగుదల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని పరిశోధన తెలిపింది. ఇది ప్రపంచ సగటు కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ.ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మందికి పైగా ప్రజలు తక్కువ ఎత్తులో ఉన్న తీర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అలాంటి ప్రాంతాల్లో సముద్ర మట్టం పెరగడమే కాదు, నేల కూడా క్రమంగా దిగజారడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తోందని శాస్త్రవేత్తలు వివరించారు.తీర ప్రాంతాల్లో భూగర్భ జలాలను అధికంగా తోడేయడం, చమురు, సహజవాయువు వెలికితీత, నదీ డెల్టాల్లోని మృదువైన నేల కుంగిపోవడం, భారీ భవనాల బరువు వంటి కారణాలతో భూమి దిగజారుతోందని అధ్యయనం వెల్లడించింది. దీనికి తోడు భూకంప ఫలకాల్లో కదలికలు, మంచు యుగం తర్వాత భూపొరలో జరుగుతున్న సహజ మార్పులు కూడా ప్రభావం చూపుతున్నాయని పేర్కొంది.కొన్ని దేశాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, నైజీరియా, ఈజిప్ట్, చైనా, ఇండోనేషియా తీర ప్రాంతాల్లో ఏడాదికి 7 నుంచి 10 మిల్లీమీటర్ల మేర సముద్ర మట్టం పెరుగుదల నమోదవుతోంది. అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీలో ఈ పెరుగుదల 4 నుంచి 5 మిల్లీమీటర్ల మధ్య ఉంది.ఇండోనేషియా రాజధాని జకార్తా అత్యంత ప్రమాదంలో ఉన్న నగరంగా అధ్యయనం పేర్కొంది. అక్కడ సగటున ఏడాదికి 13.7 మిల్లీమీటర్ల మేర నేల కుంగిపోతోంది. కొన్ని ప్రాంతాల్లో ఈ వేగం 42 మిల్లీమీటర్ల వరకు నమోదైంది. చైనాలోని టియాంజిన్, థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్, నైజీరియాలోని లాగోస్, ఈజిప్ట్‌లోని అలెగ్జాండ్రియా కూడా ప్రమాదకర జాబితాలో ఉన్నాయి.అయితే అన్ని తీర ప్రాంతాల్లో



ఇదే పరిస్థితి లేదని పరిశోధకులు తెలిపారు. స్వీడన్, ఫిన్‌లాండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భూమి పైకి లేస్తుండటంతో అక్కడ సముద్ర మట్టం ప్రభావం తక్కువగా కనిపిస్తోందని వివరించారు.భూగర్భ జలాల వినియోగాన్ని నియంత్రించడం ద్వారా నేల కుంగిపోవడాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు సూచించారు. ఒకప్పుడు ఏడాదికి 10 సెంటీమీటర్లకుపైగా కుంగిపోయిన టోక్యోలో ప్రభుత్వ చర్యలతో పరిస్థితి మెరుగుపడిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు ఇతర దేశాలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## సుప్రీంకోర్టులో జడ్జిల సంఖ్య పెంపు

మొదటిపేజీ తరువాయి - సోమవారం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న మొత్తం 34 మంది న్యాయమూర్తుల సంఖ్యను 38కు పెంచే ఉద్దేశంతో తీసుకొచ్చిన సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు-2026ను విపక్షాల తీవ్ర నిరసనల మధ్య ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. దీంతో ఈ ఏడాది మే నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించే ప్రక్రియలో కీలక ముందడుగు పడింది.లోక్‌సభ సమావేశం ప్రారంభమైనప్పటి నుంచే ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం, అయోధ్య రామాలయంలో భక్తుల విరాళాల చోరీ ఆరోపణలు, విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జ్ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ విపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ప్రశ్నోత్తరాల కార్యక్రమం సజావుగా సాగలేదు. పలుమార్లు సభను వాయిదా వేయాల్సి వచ్చింది. మధ్యాహ్నం అనంతరం సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోకి వెళ్లకుండా నినాదాలు కొనసాగించారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లును సభలో ప్రవేశపెట్టి దాని ఉద్దేశాన్ని సంక్షిప్తంగా వివరించారు.అయితే స్పీకర్ సభ్యులను పలుమార్లు శాంతించాలని కోరారు. బిల్లుపై చర్చలో పాల్గొనాలని, సభా సంప్రదాయాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. అయితే విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో చర్చ జరగలేదు. అనంతరం బిల్లును మూజువాణి ఓటుకు పెట్టగా సభ ఆమోదం తెలిపింది. ఇదే సమయంలో ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షం తీసుకొచ్చిన చట్టబద్ధ తీర్మానాన్ని కూడా మూజువాణి ఓటుతో తిరస్కరించారు.ఈ సవరణ బిల్లు ప్రకారం ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అనుమతించిన సంఖ్యను 33 నుంచి 37కు పెంచనున్నారు. ప్రధాన న్యాయమూర్తితో కలిపి మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 34 నుంచి 38కు చేరుతుంది. సుప్రీంకోర్టులో పెరుగుతున్న కేసుల సంఖ్య, న్యాయమూర్తులపై అధిక పని భారం, పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఈ బిల్లు ఆమోదం పొందిన వెంటనే సభను మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. గత వారం కూడా జనన, మరణాల నమోదు చట్ట సవరణ బిల్లు విపక్షాల ఆందోళనల మధ్య ఎలాంటి చర్చ లేకుండానే లోక్‌సభ ఆమోదించింది.ఇదిలా ఉండగా, సోమవారం లోక్‌సభలో మరో కీలక బిల్లును కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. భారతీయ గణాంక సంస్థ (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్--ఐఎస్ఐ)కు సమగ్ర చట్టపరమైన వ్యవస్థను కల్పించే భారతీయ గణాంక సంస్థ బిల్లు--2026ను కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు శాఖ సహాయ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ సభలో ప్రవేశపెట్టారు. ఆ బిల్లు ద్వారా ప్రస్తుతం 1959 చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదిస్తోంది. ఐఎస్ఐను బాడీ కార్పొరేట్?గా ఏర్పాటు చేసి పాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, విద్యా, పరిశోధనా రంగాల్లో ప్రపంచ స్థాయి సంస్థగా తీర్చిదిద్దడం, గణాంక శాస్త్రం, డేటా సైన్స్, కంప్యూటర్ సైన్స్, పరిమాణాత్మక ఆర్థిక శాస్త్రం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అవసరాలకు అనుగుణంగా సంస్థను తీర్చిదిద్దడం బిల్లు ప్రధాన లక్ష్యంగా పేర్కొంది.కొత్త చట్టం ప్రకారం భారత రాష్ట్రపతి ఐఎస్ఐకి విజిటర్‌గా వ్యవహరిస్తారు. సంస్థ నిర్వహణ కోసం ఛైర్మన్ నేతృత్వంలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఏర్పాటు చేయనున్నారు. విద్యా విధానాల రూపకల్పన, పరిపాలన, ఆర్థిక వ్యవహారాలు, జవాబుదారీతనం వంటి అంశాలకు మరింత స్పష్టమైన చట్టపరమైన రూపురేఖలు కల్పించనున్నారు. అలాగే డైరెక్టర్ నేతృత్వంలో అకడమిక్ కౌన్సిల్ ఏర్పాటు చేసి పూర్తి కాల అధ్యాపకులను అందులో సభ్యులుగా చేర్చే ప్రతిపాదన కూడా బిల్లులో ఉంది. అయితే ఆ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో కూడా విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించారు.

## పొగాకు రైతులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి - వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రుణాన్ని రెండేళ్ల కాలపరిమితిలో తిరిగి చెల్లించే వెసులుబాటు కల్పించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 250 కోట్లు కేటాయించింది. దీనికి అదనంగా, 'లో' (రాశీఖ), 'ఆఫ్-స్టైల్' (రాటట-ర్ఎశ్రీవ) రకాల పొగాకుకు కిలోకు రూ. 10 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుందని, ఈ మొత్తం నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ అవుతుందని వివరించారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాపై దాదాపు రూ. 100 కోట్ల భారం పడుతుందని అంచనా వేశారు.పొగాకు ఎగుమతిదారులు సైతం కనీస కొనుగోలు ధరలకు అంగీకరించారని పెమ్మసాని పేర్కొన్నారు. దీని ప్రకారం.. బ్రైట్ రకం కిలోకు రూ. 230, మీడియం రకం రూ. 190, లో రకం రూ. 110 మరియు ఆఫ్-స్టైల్ రకం రూ. 130గా ధరలను నిర్ణయించారు. ఈ సహాయక చర్యలు సోమవారం నుంచే అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది తమ కూటమి ప్రభుత్వం రూ. 146 కోట్ల విలువైన బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.


## రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి

మొదటిపేజీ తరువాయి - పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీమ ప్రాంత స్థితిగతులు, ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాయలసీమ ప్రాంతం తీవ్ర వెనుకబాటుతనానికి గురైందని, ఇక్కడి ప్రాకృతిక, మానవ వనరులు దోపిడీకి గురయ్యాయని అన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ. రాయలసీమ అభివృద్ధిలో ఎందుకు వెనుకబడ పోయిందో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు నాయకులు, మేధావులు ఒకే తాటిపైకి వచ్చి సీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని పిలుపునిచ్చారు.సీమ పురోగతి కోసం ఆయన 'ప్రజలు, పాడిపంటలు, పరిశ్రమలు, పర్యటకం, పర్యావరణం' విధానాన్ని సూచించారు. వచ్చే 20 ఏళ్లలో రాయలసీమను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై సమగ్ర డాక్యుమెంటరీని రూపొందించడమే కాకుండా, దాన్ని ఆచరణలో సాధించి తీరాలని అన్నారు.

## "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

మొదటిపేజీ తరువాయి - నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే అనుభవించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

## జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



మొదటిపేజీ తరువాయి - ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రజలందరికీ ఇది అత్యంత శుభదినమని, అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కాస్త ఒత్తిడి పెరిగినప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో సేవలందించారని కొనియాడారు.జోగినులకు సమాజంలో తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినులను మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యులుగా నియమించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయ, హోం, మున్సిపల్ శాఖల సమన్వయంతో బోనాల ఏర్పాట్లను మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. జోగినులకు అధికారిక గుర్తింపు కల్పించడంపై సంబంధిత శాఖ మంత్రితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం ప్రకటిస్తామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## 2028 ఎన్నికలే లక్ష్యంగా ట్రంప్ కొత్త వ్యూహం

మొదటిపేజీ తరువాయి - అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందస్తు రాజకీయ వ్యూహాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి. రాబోయే మిడ్‌టర్మ్ (మధ్యంతర) ఎన్నికల్లో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రతినిధుల సభ), సెనెట్‌పై రిపబ్లికన్ పార్టీ పట్టు సాధిస్తుందా లేదా అనే అంశంపై ట్రంప్ ఏమాత్రం ఆందోళన చెందట్లేదని ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ ఆక్సియోస్ వెల్లడించింది. ఫలితాలు ఎలా వచ్చినా రిపబ్లికన్ పార్టీపై తన ఆధిపత్యం చెక్కుచెదరదని, పైగా మరింత బలపడుతుందని ట్రంప్ భావిస్తున్నట్లు ఆయన సలహాదారుల్ని ఉటంకిస్తూ ఆక్సియోస్ రిపోర్ట్ విడుదల చేసింది. అంతేకాదు మిడ్‌టర్మ్ తర్వాత రిపబ్లికన్ పార్టీపై మరింత పట్టు సాధించి, 2028 అధ్యక్ష ఎన్నికల్ని ప్రభావితం చేయడమే ట్రంప్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోందని పేర్కొంది. రిపబ్లికన్లు కాంగ్రెస్‌లో మెజార్టీని నిలుపుకుంటే ట్రంప్‌కు మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వివరించింది.ఆక్సియోస్ కథనం ప్రకారం- ట్రంప్ దృష్టి కేవలం ప్రస్తుత తన పదవీ కాలం చివరి రెండేళ్లకే కాకుండా, తర్వాత కూడా రిపబ్లికన్ పార్టీలో తన ఆధిపత్యాన్ని కొనసాగించడంపైనే ఉంది. పార్టీలో ఇప్పటికీ ట్రంప్‌కే అత్యధిక ప్రజాదరణ ఉంది. ట్రంప్ తన అధికారాన్ని లేదా వారసత్వాన్ని సులభంగా వేరొకరికి బదిలీ చేసే వ్యక్తి కాదు. తన పొలిటికల్ నెట్‌వర్క్, ఫండ్ రైజింగ్ పవర్, బలమైన ఓటు బ్యాంక్ ద్వారా తన అధ్యక్ష పదవీ కాలం పూర్తయిన తర్వాత కూడా అమెరికా రాజకీయాల్ని శాసించాలనేదే ట్రంప్ వ్యూహంగా కనిపిస్తోంది. 'ట్రంప్ డబ్బు అడిగితే ప్రజలు ఇప్పటికీ విరాళాలు ఇస్తున్నారు. అదే ఆయనకు రాజకీయ బలం.' అని ఒక సలహాదారు ఆక్సియోస్‌కు చెప్పినట్లు తెలిపింది. మరో సలహాదారు 'మీ బ్యాంక్ ఖాతాను బట్టే మీ రాజకీయ భవిష్యత్తు కూడా ఆధారపడి ఉంటుంది.' అని వ్యాఖ్యానించినట్లు నివేదిక తెలిపింది. ఇందులో భాగంగా పార్టీని పూర్తి స్థాయిలో తన గుప్పిట్లోనే ఉంచుకోవడమే ఆయన నైజమని నివేదిక స్పష్టం చేసింది.అమెరికా రాజ్యాంగం ప్రకారం ట్రంప్ మరోసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అవకాశం ఉందా అనే అంశంపై వివాదాలు ఉన్నప్పటికీ, ఆయన మాత్రం 2028 పోటీ అవకాశాలపై చర్చను చివరి వరకు కొనసాగించే అవకాశం ఉందని ఆక్సియోస్ పేర్కొంది. అది వాస్తవంగా పోటీ చేయడానికన్నా, పార్టీపై తన ప్రభావాన్ని కొనసాగించేందుకు ఉపయోగపడే రాజకీయ వ్యూహంగా కూడా ఉండొచ్చని నివేదిక అభిప్రాయపడింది.2028 అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కాంబినేషన్‌ను బరిలోకి దింపే ఆలోచనలో ట్రంప్ ఉన్నట్లు రిపోర్ట్ వెల్లడించింది. పార్టీపై ఉన్న తన పట్టును ఉపయోగించి 2028 ఎన్నికల్లో అభ్యర్థి ఎంపికలో, పార్టీ సిద్ధాంతాల్ని రూపొందించడంలో ట్రంప్‌దే తుది నిర్ణయం కానుంది. జేడీ వాన్స్, మార్కో రూబియోలతో పాటుగా ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్, టెక్సాస్ సెనెటర్ టెడ్ క్రూజ్, మిస్సోరి సెనెటర్ జోష్ హాప్లీ వంటి ఇతర నేతలు 2028 రేసులోకి రావాలని భావిస్తున్నారు. కానీ ట్రంప్ మద్దతు లేకుండా ముందుకెళ్లడం వారికి సవాలుగా మారనుంది. అయితే ఇక్కడ వాన్స్, మార్కో రూబియో వంటి నాయకులు ట్రంప్ మద్దతు కోల్పోకుండా స్వతంత్ర రాజకీయ గుర్తింపు తెచ్చుకోవడం కష్టమవుతుందని తెలిపింది. ట్రంప్ ప్రభావం కొనసాగితే ఆయనకు వ్యతిరేకంగా వెళ్లడం కూడా వారికి రాజకీయంగా సవాలుగా మారొచ్చని నివేదిక విశ్లేషించింది.ఒకవేళ మిడ్‌టర్మ్ ఎన్నికల్లో డెమొక్రాట్లు విజయం సాధించి, కాంగ్రెస్‌లో మెజార్టీ సాధించినా ట్రంప్ ఏ మాత్రం భయపడేలా లేరని ఆక్సియాస్ తెలిపింది. తన కుటుంబం, ఆస్తులు, విధానాలపై విచారణలు చేపట్టినా ఎదుర్కొనేందుకు ఆయన సిద్ధంగా ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. కాంగ్రెస్ జారీ చేసే సమన్లను తిరస్కరించాలని, విచారణకు సహకరించవద్దని ట్రంప్ తన యంత్రాంగానికి, బంధువులకు సూచించే అవకాశం ఉందని ఈ రిపోర్ట్ పేర్కొంది. ఇది అధ్యక్ష అధికారాల పరిమితులకు, కాంగ్రెస్ పర్యవేక్షణ అధికారాలకు నడుమ తీవ్ర రాజ్యాంగ సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో ప్రభుత్వం ఒత్తిడి అత్యంత బాధాకరం

మొదటిపేజీ తరువాయి - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుదర్శన్ రెడ్డి విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలను ఏ ఒక్కరినీ వదలకుండా వేధింపులకు, టార్చర్‌కు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.పెద్ది సుదర్శన్ రెడ్డి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడేవారని, ప్రభుత్వంలోని అక్రమాలను నిరంతరం బయటపెట్టేవారని కేటీఆర్ గుర్తుచేశారు. సివిల్ సప్లైస్ స్కామ్‌తో పాటు విద్యాశాఖలోని బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారని చెప్పారు. ఆ ఆధారాలను ఈడీ కార్యాలయానికి అందజేయడమే కాకుండా సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారని తెలిపారు. అయితే, సుదర్శన్ రెడ్డి మరణించిన మరునాడే సుప్రీంకోర్టు నుంచి నోటీసులు జారీ అవుతూ గైడెన్స్ రావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని వ్యక్తులు ఆయన విమర్శలను తట్టుకోలేక, అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని ఆరోపించారు.బీసీ రిజర్వేషన్లను ప్రధాని మోదీ నిలిపివేసారని సీఎం రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నారని, ఆయన చేసిన తీర్మానం కేవలం ఒక చిత్తు కాగితమని కొట్టిపారేశారు. సోనియా గాంధీ తెచ్చిన విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారా అని ప్రశ్నించారు. గురుకులాల్లో 150 మంది విద్యార్థులు చనిపోవడం, 7 వేల ఐటీ ఉద్యోగాలు పోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. గోదావరిలో నీళ్లు సముద్రం పాలు అవుతున్నా రైతాంగానికి నీళ్లందించకుండా ఎండబెడుతున్నారని మండిపడ్డారు. పంపింగ్ ద్వారా నీళ్లు మిడ్ మానేరుకు ఎలా వస్తున్నాయో తెలియని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హెలికాప్టర్లలో వెళ్లి పోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేయడం వెనుక రూ.200 కోట్లు కొల్లగొట్టేందుకు సీఎం



రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు వేసిన స్కెచ్ ఉందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసే కుట్రలు సాగుతున్నాయని అన్నారు.

## మంథనిలో పరిపాలన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ఆగస్టు 03( వార్తా సంధ్య ) :** మంథని పట్టణంలో నిర్మాణంలో ఉన్న సమీకృత ఆర్డీవో కార్యాలయం, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, నూతన మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణ పనులను సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. అభివృద్ధి, నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను నిర్మాణ పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. మంథని ప్రజలకు త్వరితగతిన ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని మంత్రి తెలిపారు. ప్రజల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా, జవాబు దారితనంతో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు దిశా, నిర్దేశం చేశారు

## అంగన్వాడి భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు



**సింగరేణి (కారేపల్లి ) ప్రతినిధి ఆగస్టు 3 (వార్త సంధ్య ) :** మండలం పేరుపల్లి గ్రామం సర్పంచ్ పద్మావతి విరభద్రు చేతుల మీదుగా అంగన్వాడి సెంటర్-2 టీచర్ శ్రీమతి సుశీల మేడమ్ , స్వర్గీయ పర్స సూర్యప్రకాశరావు -- ఛాయాదేవి జ్ఞాపకార్థంగా గ్రామ పంచాయతీకి దానం చేసిన స్థలంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం అధికారికంగా స్థలం కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి వీరభద్రు , పంచాయతీ కార్యదర్శి, సురేష్ గ అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సూపర్వైజర్ , గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ చిన్నారుల భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తూ, సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు

## ప్రజావాణి... ప్రజల గోడు వినడానికా ? ఫైళ్లకే పరిమితమా ?

- నెలలు గడిచినా ఫిర్యాదులకు స్పందన శూన్యం..!

- బీజేపీ మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, ప్రధాన కార్యదర్శి సామల అశోక్




**మంథని, ఆగస్టు 03 (వార్త సంధ్య ) :** మంథని ఆర్డీఓ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా కాకుండా, ఫిర్యాదులను స్వీకరించి ఫైళ్లలోనే పరిమితం చేసే కార్యక్రమంగా మారిందని బీజేపీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ఆరోపించారు. సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజావాణిలో నెలల క్రితం సమర్పించిన వినతిపత్రాలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు. అందించిన ఫిర్యాదులకు ఎలాంటి స్పందన లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు విమర్శించారు. "ప్రజావాణి ప్రజల గోడు వినే వేదికా లేక దరఖాస్తులు స్వీకరించి ఫైళ్ల కుప్పల్లో పక్కన పెట్టడానికా అని వారు ప్రశ్నించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను ప్రజలకు బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. నెలల తరబడి బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. అలాగే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వయంగా చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు గడువులోగా పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఇదే నిర్లక్ష్య ధోరణిని కొనసాగిస్తే, బాధితులతో కలిసి మంథని ఆర్డీఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని సబ్బని సంతోష్, సామల అశోక్ హెచ్చరించారు.

## ఐదు నెలలుగా జీతాల కోసం ఎదురుచూపులు..!

ఎంపీడీవో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లకు తీరని వేతన కష్టాలు

పని చేయిస్తున్నా.. జీతాలు మాత్రం చెల్లించడం లేదంటూ ఆవేదన



**సింగరేణి,(కారేపల్లి)ప్రతినిధి ఆగస్టు 03, (వార్త సంధ్య ):సింగరేణి :** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం (ఎంపీడీవో)లో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు గత ఐదు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రోజువారీ సేవలను నిరంతరం అందిస్తూ, వివిధ పరిపాలనా పనుల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ తమ వేతనాల విషయంలో నిర్లక్ష్యం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఇంటి అద్దెలు, పిల్లల విద్యా ఖర్చులు, నిత్యావసర అవసరాలు, వైద్య ఖర్చులు తీర్చడం కష్టంగా మారిందని తెలిపారు. కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలియక తీవ్ర ఆందోళనలో ఉన్నామని వాపోయారు. ప్రభుత్వ సేవల్లో భాగంగా ప్రతిరోజూ పూర్తి స్థాయిలో విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు మాత్రం నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం అన్యాయమని వారు ప్రశ్నించారు. "పని విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదంటారు.. కానీ మా జీతాల విషయంలో మాత్రం ఎందుకు ఆలస్యం చేస్తున్నారు?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఇకపై ప్రతి నెలా నిర్ణీత సమయంలో జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్లు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, వారి వేతన సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ శ్రమకు తగిన గుర్తింపు, ఆర్థిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఆగస్టు 9 చలో కొత్తగూడెంకు సీతక్క రాక

ప్రపంచ ఆదివాసి దినోత్సవ మహా సాంస్కృతిక ర్యాలీలో పాల్గొంటానని మంత్రి హామీ



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 'చలో కొత్త గూడెం' భారీ ఆదివాసి మహా సాంస్కృతిక ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరుకావాలని తుడుందెబ్బ, ఆదివాసి సంఘాల ప్రతినిధులు రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే మహా సాంస్కృతిక ర్యాలీలో తాను అగ్రభాగాన పాల్గొంటానని తెలిపారు. తనతో పాటు ఆదివాసి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కూడా ఈ ర్యాలీలో పాల్గొనేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆదివాసి సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు కోడెం వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజు, ఆదివాసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పులుసం భద్రం, ఇల్లందు మండల అధ్యక్షులు గుమ్మడి రామ్‌కుమార్, కొత్తగూడెం డివిజన్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం అంజిబాబు, పినపాక మండల నాయకులు పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికే పీకే - 2 డీప్ సైడ్ బ్లాక్ ఫలించిన ఎఐటీయూసీ పోరాటం

**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ వేలంపాటలో చివరకు సింగరేణి సంస్థ విజయం సాధించడంతో, ఇది ఎఐటీయూసీ చేపట్టిన నిరంతర ఉద్యమాలు, కార్మికుల ఐక్యతకు దక్కిన విజయమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ, మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ విషయంలో జెన్కోను వేలంపాట ప్రక్రియ నుంచి తప్పించి, సింగరేణి ఒక్కటే పాల్గొనేలా చేసి బ్లాక్‌ను సంస్థకే కేటాయించాలని ఎఐటీయూసీ మొదటి నుంచే డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్ సాధన కోసం రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, గనుల వద్ద నిరసనలు, వినతిపత్రాల సమర్పణ, భారీ ఆందోళనలు చేపట్టామని, నాయకుల అరెస్టులను కూడా లెక్కచేయకుండా ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించామని తెలిపారు. ఆ పోరాటాల ఫలితంగానే సింగరేణి వేలంలో పాల్గొని 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను దక్కించుకుందని పేర్కొన్నారు. ఈ విజయానికి సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలు, ఎఐటీయూసీ చేపట్టిన ఉద్యమాలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. పీకే--2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి భవిష్యత్తుకు, వేలాది మంది కార్మికుల ఉపాధికి, మణుగూరు ప్రాంత అభివృద్ధికి అత్యంత కీలకమని



పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఈ బ్లాక్‌ను జెన్కో పేరుతో వేలంలో ప్రవేశపెట్టి, చివరకు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలను ఎఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. "జెన్కో కాదు... సింగరేణికే మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ కేటాయించాలి" అనే నినాదంతో, "సేవ్ సింగరేణి -- సేవ్



మణుగూరు" ఉద్యమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. చివరకు జెన్కోపై పైచేయి సాధిస్తూ సింగరేణి 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో బ్లాక్‌ను దక్కించుకోవడం ఎఐటీయూసీ ఉద్యమ చరిత్రలో మరో చిరస్మరణీయ విజయంగా నిలిచిందని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు.

## దళితుల హక్కులకు భరోసా కల్పించాలి

కలెక్టరేట్ ముట్టడితో ప్రభుత్వానికి డీహెచ్‌పీఎస్ హెచ్చరిక

**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** దళితుల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వివక్షపూరిత విధానాలను విరమించి, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో సలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులతో పాటు తరతరాలుగా నివసిస్తున్న దళితులకు కూడా సమాన హక్కులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించాలని కోరారు. సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేసి భూ హక్కులను రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ సబ్‌ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించి నిధులను పూర్తిగా విడుదల చేయాలని, దళిత యువ పారిశ్రామికవేత్తలకు మంజూరైన ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని



వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులను విడుదల చేసి, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చాలని కోరారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో దళిత నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దళితుల సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో భారీ ధర్నాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడులు చేపడతామని హెచ్చరించారు.



అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ అంకితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు గనిగళ్ల వీరాస్వామి, విశంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దొంతమాల చెన్నయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. రత్నకుమారి, పోలమూరు ధనలక్ష్మి, మద్దాల హరిత, జంగం మోహన్‌రావు, మామిడాల ధనలక్ష్మి, వరుసు రామకృష్ణ, పొలామూరి శ్రీనివాస్, మండల రాజు, రవికిషోర్, మేదిని లక్ష్మి, దారా లక్ష్మి, ఇమ్మానుయేల్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రామవరంలో చిట్టీల దందా పై బాధితుల తీవ్ర ఆరోపణలు

లైసెన్స్, అనుమతులు లేకుండా వ్యాపారం సాగుతోందని వాదనలు

అధిక వసూళ్లు, బెదిరింపులు, తప్పుడు కేసులతో వేధింపులు

సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్

**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతంలో చిట్టీల వ్యాపారం పేరుతో కొందరు నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారంటూ బాధితులు, స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు, చట్టబద్ధమైన లైసెన్స్ లేకుండానే చిట్టీల వ్యాపారం కొనసాగుతోందని వారు వాదిస్తున్నారు. బాధితుల ఆరోపణల ప్రకారం, చిట్టీల్లో చేరిన సభ్యులు ఒకటి లేదా రెండు నెలలు వాయిదాలు ఆలస్యంగా చెల్లించినా వారి ఇళ్ల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల ఎదుట అవమానకరంగా మాట్లాడటం, దురుసుగా ప్రవర్తించడం, తీవ్ర ఒత్తిడి తీసుకురావడం వంటి ఘటనలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అప్పు వసూళ్ల పేరుతో మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని పలువురు వాపోతున్నారు. మరింతగా, తమను ప్రశ్నించిన వారు లేదా లెక్కలు అడిగిన వారిపై చెక్ బౌన్స్ కేసులు నమోదు చేయిస్తామని బెదిరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొందరు స్థానికుల వాదన మేరకు, ఎస్సీ, ఎస్టీ




(అత్యాచార నిరోధక) చట్టం పేరును ప్రస్తావిస్తూ తప్పుడు కేసుల్లో ఇరికిస్తామంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా చాలామంది బాధితులు బహిరంగంగా ఫిర్యాదు చేయడానికి కూడా వెనుకాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా, చెల్లించాల్సిన అసలు బకాయిల కంటే ఎక్కువ మొత్తాలను డిమాండ్ చేస్తున్నారని, ఒక మొత్తాన్ని మరో మొత్తంతో కలిపి రెట్టింపు వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. చెల్లింపుల లెక్కల విషయంలో స్పష్టత ఇవ్వకుండా, ఒత్తిడి ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారని కొందరు బాధితులు పేర్కొంటున్నారు. స్థానికుల వాదన ప్రకారం, ఈ వ్యవహారం కొంతకాలంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిట్‌ఫండ్ నిర్వహణకు అవసరమైన లైసెన్స్, నమోదు, అనుమతులు ఉన్నాయా? ఆర్థిక లావా దేవీలు చట్టబద్ధంగా జరుగుతున్నాయా? సభ్యుల నుంచి వసూ లు చేస్తున్న నగదు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఉందా? అనే అంశాలపై లోతైన విచారణ జరపాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా, ఈ ఆరోపణలపై జిల్లా పోలీసు అధికారులు, రెవెన్యూ శాఖ, చిట్‌ఫండ్‌లను పర్యవేక్షించే సంబంధిత శాఖలు, ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థలు స్పందించి వాస్తవాలను వెలికి తీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు జరిగి నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత వ్యక్తుల వివరణను కూడా అధికారులు తీసుకుని, ఇరువైపుల వాదనలు పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ మద్యం విక్రయాలపై మీడియాలో వరుస కథనాలు... అయినా అధికారుల చర్యలు శూన్యమా?

ప్రజల ఫిర్యాదులు ఒకవైపు... మీడియాలో కథనాలు

మరోవైపు... అయినా మార్పు ఎక్కడ?

"మా కుటుంబాలు నాశనం అయిన తర్వాతే స్పందిస్తారా?"

అంటూ సింగరేణి మండల ప్రజల ఆవేదనలి

**సింగరేణి (కారేపల్లి )ప్రతినిధి ఆగస్టు 3,(వార్త సంధ్య ):** సింగరేణి మండలం లో అక్రమ మద్యం విక్రయాలపై గత కొంతకాలంగా మీడియాలో వరుస కథనాలు వెలువడుతున్నాయని, ప్రజలు కూడా పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించడం లేదని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మీడియాలో పదేపదే కథనాలు వస్తున్నాయి... ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు... అయినా సమగ్ర తనిఖీలు జరిగాయా? ఫిర్యాదులపై విచారణ చేపట్టారా? చేపట్టితే ఫలితాలను ప్రజలకు ఎందుకు వెల్లడించడం లేదు? అక్రమాలు లేవంటే అధికారికంగా స్పష్టం చేయండి. ఉంటే వాటిని అరికట్టేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలు, కాలనీల్లో అక్రమ మద్యం విక్రయాలపై వస్తున్న ఫిర్యాదుల కారణంగా అనేక కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. మద్యం వ్యసనం వల్ల కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని, మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,



యువత భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొంటున్నారు.

**ప్రజల ఆవేదన ఒక్కటే...**

"మా కుటుంబాలు నాశనం అయిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? మా గోడు వినేది ఎవరు? మీడియా కథనాలు, ప్రజల ఫిర్యాదులు కూడా చర్యలకు దారితీయకపోతే సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? మా బాధను నిర్లక్ష్యం చేయకుండా, వాస్తవాలను వెలికితీసి ప్రజలకు న్యాయం చేయాలి." అని స్థానికులు కోరుతున్నారు.



**ప్రజలు కోరేది ఆరోపణలు కాదు... పారదర్శక విచారణ.**

**ప్రజలు కోరేది ప్రచారం కాదు... చట్టప్రకారం చర్యలు.**

అందుకే సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక బృందాలతో సమగ్ర తనిఖీలు నిర్వహించి, అందిన ఫిర్యాదులపై నిష్పాక్షిక విచారణ చేపట్టి, వాస్తవాలను అధికారికంగా ప్రజలకు వెల్లడించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని, చట్టం అందరికీ సమానమనే నమ్మకాన్ని నిలబెట్టాలని కోరుతున్నారు. "ప్రజల కన్నీళ్లకు సమాధానం మాటల్లో కాదు... చర్యల్లో కనిపించాలి" అని సింగరేణి మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టం చేసి అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి

ప్రపంచ బ్యాంక్ డిజిటల్--ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీతో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమావేశం.

డిజిటల్ గవర్నెన్స్, సైబర్ భద్రత, డేటా సెంటర్లపై విస్తృత చర్చ.

టి-ఫైబర్ పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 03:** రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన డిజిటల్--ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. సమావేశంలో డిజిటల్ ఇండియా -- వికసిత్ భారత్--2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల ఆధునీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్



యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి రంగాల్లో ప్రపంచ బ్యాంక్ అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ రంగంలో పెట్టుబడులకు హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

### టి-ఫైబర్ పై సమీక్ష

అనంతరం టి-ఫైబర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవల విస్తరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. టి-ఫైబర్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, ప్రపంచ బ్యాంక్ డిజిటల్--ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ, టి-ఫైబర్ ఎం.డి., సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి : ఎంపీ వద్దిరాజు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బీఆర్ఎస్ ఎంపీ రవిచంద్ర విమర్శలు

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో బీజేపీ ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు, కాంగ్రెస్ పార్టీ ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశారు. అయితే ఆ హామీలు అమలు కాకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతోందని అన్నారు. ఖమ్మం జిల్లా న్యూలక్ష్మీపురానికి చెందిన వేణుకుమార్ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల కాకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పక్కా ఇల్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం తగిన నోటిఫికేషన్లు విడుదల కాలేదని, ముఖ్యంగా పోలీసు శాఖలో వేలాది ఖాళీలు ఉన్నప్పటికీ పరిమిత పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం యువతలో అసంతృప్తిని పెంచిందని విమర్శించారు. విద్యార్థులు, యువత, అధ్యాపకులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కూడా ఎంపీ రవిచంద్ర తప్పుబట్టారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నికల హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులు, యువత ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా చదువులు కొనసాగించాలని సూచించిన ఆయన, బీఆర్ఎస్ నిరుద్యోగుల పక్షాన నిలుస్తుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు.। గమనిక: పై కథనం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విడుదల చేసిన ప్రకటన ఆధారంగా రూపొందించబడింది. ఇందులోని ఆరోపణలు, వ్యాఖ్యలు ఆయా నేత అభిప్రాయాలుగా పరిగణించాలి.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## మంత్రి చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు



**మంథని, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** పాఠశాల విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని మంచి గుర్తింపు సాధించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో క్రీడాకారులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంపొందించుకోవాలన్నారు. అందుకు ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. మంథని డిఎస్ఆర్ సాఫ్ట్వేర్ కంపెనీ వారు నమంథని మండల పాఠశాల స్థాయి విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎక్లస్ పూర్ విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనపరిచారు. బ్యాడ్మింటన్ లో గర్ల్స్ మొదటి స్థానం, కో-కో గర్ల్స్ రెండో స్థానం, ప్లేస్ కబడ్డీ గర్ల్స్ మొదటి స్థానం, క్యారం లో బాలికలు మొదటి స్థానం, చెస్ లో రుక్మిణి రెండో స్థానంలో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎక్లాస్ పూర్ ప్రిన్సిపాల్ గొల్లపల్లి జ్యోతి, పి ఈ టి దొమ్మటి రవీందర్, సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్ఎఫ్ఐ పోరాటం ఫలితం.. ఆర్సీఓ మార్పు



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి (=జూ)గా బీఏఎల్ నారాయణ నాయక్‌ను నియమించిన నేపథ్యంలో, ఇప్పటివరకు ఆ బాధ్యతలు నిర్వహించిన రత్నకుమారిని విధుల నుంచి తప్పించినట్లు సమాచారం. ఈ నిర్ణయంపై డీఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపింది. రత్నకుమారిని తొలగించాలని డిమాండ్ చేస్తూ డీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గతంలో పలుమార్లు ఆందోళనలు, ధర్నాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ, తమ నిరంతర పోరాటానికి ఫలితంగా ఈ మార్పు జరిగిందని పేర్కొన్నారు. రత్నకుమారిని తొలగించాలని. డిమాండ్ చేస్తూ గతంలో ఆర్సీఓ కార్యాలయం ముందు చెప్పులతో ధర్నా నిర్వహించిన డీఎస్ఎఫ్ఐ నాయకులు

## డీమ్డ్ యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ బీసీలపై జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని యూనివర్సిటీలను రద్దు చేయాలని బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 3 :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎస్సీ ఎస్టీ బీసీ జరుగుతున్న అన్యాయాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డీమ్డ్ యూనివర్సిటీలు ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు ప్రవేట్ యూనివర్సిటీల వల్ల పేదవాడికి న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుని డీమ్డ్ ప్రైవేట్ యూనివర్సిటీలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వమే పేద విద్యార్థులకు అన్యాయం చేస్తూ ప్రవేట్ యూనివర్సిటీ ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదని ఆయన డిమాండ్ చేశారు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు 13వ తేదీన జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పేద విద్యార్థుల పక్షం ఎప్పుడు పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రాములు సేవా సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)ఆగస్టు 3 :** సోమవారం సచివాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించి వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, దేశ స్వాతంత్ర్య స్ఫూర్తికి తగిన విధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి ముందుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లోని సైనిక్ స్మారక్ వద్ద అమరవీరులకు పుష్పాంజలి ఘటిస్తారని, అనంతరం హైదరాబాద్ గోల్కొండ కోటలోని రాణీ మహల్ లాన్స్‌లో నిర్వహించే ఈ వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని సిఎస్ తెలిపారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఆయన ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వేదిక ఏర్పాటు, సిట్టింగ్ ఇతర సౌకర్యాలు, అత్యవసర సేవలు తదితర అంశాలపై ముందస్తు ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రోడ్లు, భవనాల శాఖ వేదిక నిర్మాణం, స్టేజ్, సిట్టింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్, రహదారుల మరమ్మతులు, తదితర మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టడంతో పాటు వీఐపీలు, పాల్గొనేవారి రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు వేదిక పరిసరాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ తగిన సంఖ్యలో వైద్య బృందాలు, అంబులెన్సులు, ప్రాథమిక చికిత్స కేంద్రాలను వ్యూహాత్మక ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఫైర్ టెండర్లు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, బ్యాకప్ ఏర్పాట్లను చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. ఇతర శాఖలు కూడా తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, అన్ని పనులను వేడుకలకు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు, సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్ర ప్రతిష్ఠను చాటే విధంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, వాణి ప్రసాద్, జీఏడీ (పొలిటికల్) ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, హోంశాఖ ప్రధాన కార్యదర్శి శిఖా గోయెల్, డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సమాచార ఁ పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక యువతకు ఉపాధి కల్పించే అభివృద్ధి, పెట్టుబడులే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- ఉద్యోగమే లక్ష్యంగా యువత వచ్చే మూడు నెలలు క్రమశిక్షణతో సిద్ధం కావాలి
- పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది
- ప్రభుత్వం--పరిశ్రమలు కలిసి పనిచేస్తే సమాజానికి మరింత మేలు జరుగుతుంది
- బొక్కలవాగు అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి
- స్థానిక యువతకు ఉపాధి కల్పించే పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం
- మంథనిలో విస్తృతంగా పర్యటించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





**మంథని, ఆగస్టు 03( వార్త సంధ్య) :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించే అభివృద్ధి కార్యక్రమాలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా శివకిరణ్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మన ఊరు--మన కోచింగ్ సెంటర్' ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసి ఉచిత హెల్మెట్లను పంపిణీ చేశారు. మంథని క్యాంపు కార్యాలయంలో హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి పరిశ్రమల అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమం ప్రాజెక్ట్ షైన్'కింద చేపడుతున్న బొక్కలవాగు చెక్‌డ్యామ్ అప్‌గ్రేడేషన్, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నూతన డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు.

### లిఉద్యోగం సాధించే వరకు అండగా ఉంటుంది

'మన ఊరు--మన కోచింగ్ సెంటర్' ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ప్రస్తుతం మరో 7 వేలకుపైగా పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత పూర్తిగా వినియోగించుకోవాలని, రాబోయే మూడు నెలలు జీవితాన్ని మార్చే కాలంగా భావించి స్పష్టమైన లక్ష్యంతో సిద్ధం కావాలని సూచించారు. కోచింగ్ సెంటర్‌లో అత్యుత్తమ శిక్షణతో పాటు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్, వసతి, భోజన సౌకర్యాలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 15 గంటలు క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం వరకు తన బాధ్యత అని, ఉద్యోగం సాధించడం మాత్రం వారి సంకల్పం, కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. తాను దారి చూపగలనని, కానీ విజయాన్ని అందుకునేది వారి కృషి ద్వారానేనని అన్నారు. వచ్చే మూడు నెలలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మంచి ఆలోచనలతో, క్రమశిక్షణతో చదివి ఉద్యోగం సాధిస్తే వారి కుటుంబాల్లో ఆనందం నింపినట్లవుతుందని, అదే తనకు నిజమైన సంతృప్తి అని తెలిపారు.

### పరిశ్రమలకు ప్రభుత్వం పూర్తి సహకారం

మంథని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక వసతులు అన్నింటినీ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి మరిన్ని నాణ్యమైన పెట్టుబడులు రావడం, స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

### బొక్కలవాగు అభివృద్ధితో నీటి సంరక్షణ

### - ప్రజలకు మెరుగైన వాతావరణం

హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థ తమ సీఎస్ఆర్ కార్యక్రమం లి'ప్రాజెక్ట్ షైన్'లి కింద చేపడుతున్న బొక్కలవాగు చెక్‌డ్యామ్ అప్‌గ్రేడేషన్, సుందరీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొక్కలవాగు వద్ద గార్డెనింగ్, ఓపెన్ జిమ్ అప్‌గ్రేడేషన్, వాకింగ్ ట్రాక్, చిన్నారుల కోసం పార్కు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా బొక్కలవాగులో పేరుకుపోయిన పూడికను తొలగించేందుకు డీ-సిల్టింగ్ పనులు కూడా చేపడుతున్నామని చెప్పారు. బొక్కలవాగు బండ్ అభివృద్ధి పనులకు గతంలో 2011-12లో అనుమతులు లభించాయని, ప్రస్తుతం వాటిని ఆధునికీక రిస్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులను సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టాలని హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థను కోరగా, సంస్థ ప్రతినిధులు సాను కూలంగా స్పందించి రూ.2 కోట్ల నిధులు అందించారని మంత్రి పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు ద్వారా నీటి సంరక్షణ మెరుగుపడటంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి పనిచేస్తే సమాజానికి మరింత మేలు చేయగలమని పేర్కొంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సంస్థను అభినందించారు. తెలంగాణ వ్యాప్తంగా మరిన్ని పరిశ్రమలు కూడా ఇలాంటి సామాజిక బాధ్యత కార్య క్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.బొక్కలవాగు సుంద రీకరణ, గార్డెనింగ్, డీ-సిల్టింగ్, వాకింగ్ ట్రాక్, జిమ్, చిన్నా రుల పార్కు తదితర అభివృద్ధి పనులను అత్యున్నత నాణ్యతతో, నిర్దే శిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ వైద్య సేవల బలోపేతానికి చర్యలు

అనంతరం మంథని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నిర్వహించిన నూతన డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొని ప్రభుత్వ వైద్య సేవల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

### కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలన

పర్యటనలో భాగంగా రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి స్థానిక యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### మంథని అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి మాట్లాడుతూ మంథని పట్టణంలో రోడ్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పలు మౌలిక వసతుల పనులను ప్రభుత్వం ప్రాధాన్యతతో చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో సురేష్ , మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, సయేందర్ రెడ్డి,తహసిల్దార్ ఆరిఫ్ ఉద్దీన్ ,ప్రజాప్రతినిధులు, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రతినిధులు, ఇతర పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో వెయ్యి మంది పేషెంట్లకు రొబోటిక్ సర్జరీలు

## డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)ఆగస్టు 3. :** నిమ్స్ హాస్పిటల్ మరో ఘనతను సాధించింది. రెండున్నర సంవత్సరాల వ్యవధిలోనే నిమ్స్ హాస్పిటల్‌లో 1,000 రొబోటిక్ సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని కలిసిన డాక్టర్ రాహుల్ దేవరాజ్, నిమ్స్ సాధించిన ఈ ఘనతను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్‌తో పాటు రొబోటిక్ సర్జరీల్లో భాగస్వాములైన డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో నిమ్స్ కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఇటీవలే నిమ్స్‌లో 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తవడం, ఇప్పుడు 1,000 రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవడం ప్రభుత్వ వైద్యరంగ సామర్థ్యానికి నిదర్శనమని మంత్రి అన్నారు.

దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిమ్స్, దేశంలోనే ప్రముఖ అవయవ మార్పిడి కేంద్రాల్లో ఒకటిగా నిలిచిందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక వైద్య సేవలను మరింత విస్తరిస్తోందని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం నిమ్స్‌తో పాటు ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లో కూడా రొబోటిక్ సర్జరీలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న కొత్త టిమ్స్ హాస్పిటళ్లతో పాటు గాంధీ, కొత్త ఉస్మానియా హాస్పిటల్‌లోనూ అత్యాధునిక రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేసి, ప్రపంచ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వ రంగంలోనే అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. డాక్టర్ రాహుల్ దేవరాజ్ మాట్లాడుతూ.. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన వెయ్యి రొబోటిక్ సర్జరీల్లో యూరాలజీ విభాగంలో 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో 248, సర్జికల్ ఆంకాలజీ విభాగంలో 162 శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శస్త్రచికిత్సల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి ప్రభుత్వ పథకాల ద్వారా రోగులకు పూర్తిగా ఉచితంగా నిర్వహించడం విశేషమని తెలిపారు. దీంతో ఖరీదైన రొబోటిక్ సర్జరీలను కూడా సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగలిగామని చెప్పారు. ఈ విజయా నికి యూరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ ఆంకా లజీ, అనస్థీషియా విభాగాలు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందం, ఇతర సహాయక విభాగాల సమిష్టి కృషి కారణ మని డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. రాష్ట్రంలో ఆధునిక వైద్య సేవల బలోపేతానికి నిరంతరం సహకరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి దామో దర్ రాజనర్సింహ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ దేవరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించే దిశగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.





# ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో దారుణ పరిస్థితులు..!

## వాష్‌రూమ్‌ల వద్ద మురుగునీరు, మూత్రం కలిసిపోయి దుర్వాసన

## జారి పడుతున్న విద్యార్థులు.. పట్టించుకోని యాజమాన్యం

## వీడియో తీస్తున్న విలేకరిని బెదిరించారనే ఆరోపణ



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (వార్త సంధ్య) :** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరంలో ఉన్న ఎస్ఆర్ ప్రైమ్ ప్రైవేట్ స్కూల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలోని వాష్‌రూమ్‌ల సమీపంలో నీరు నిల్వ ఉండడంతో పాటు మూత్రం కలిసిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, పరిశుభ్రత పూర్తిగా లోపించిందని స్థానికులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాత్రూంకు వెళ్లే మార్గంలో నేల మొత్తం జారుడుగా మారడంతో పలువురు విద్యార్థులు జారి పడుతున్నప్పటికీ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులను చిత్రీకరించేందుకు వెళ్లిన విలేకరిని పాఠశాల యాజమాన్యం బెదిరించే ప్రయత్నం చేసిందని సమాచారం. జిల్లా విద్యాశాఖ అధికారులకు (డీఈవో) ఫిర్యాదు చేస్తామని చెప్పిన తర్వాత, సమస్యను సరిచేస్తామని హామీ ఇచ్చినా, అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఫోన్ చేసి విలేకరిని బెదిరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన ఇలాంటి అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు, కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలో పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలకు పిలుపు

## ఆగస్టు 15న హైదరాబాద్ నుంచి కరీంనగర్ వరకు మహా ర్యాలీ



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 3. :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఇంటికీ, ప్రతి వీధికీ చేర్చే లక్ష్యంతో "తిరంగా ర్యాలీ--2026" నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. భారత్ మీడియా పాయింట్, భారత్ న్యూస్, భారత్ ఎఫ్ఎం, భారత్ సేవా కేంద్ర, భారత్ బజార్ సంస్థలు అఖండ భారత్ సేవా ఫౌండేషన్ సహకారంతో ఈ జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.ఆగస్టు 15న ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల మీదుగా కరీంనగర్ చేరుకోనుంది. దేశ సమైక్యత, జాతీయ గౌరవం, త్రివర్ణ పతాక ప్రాధాన్యతను ప్రజల్లో మరింత బలోపేతం చేయడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా యువజన సంఘాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సంస్థలు, నివాస సంఘాలు, వ్యాపార సంస్థలు, మీడియా ప్రతినిధులు, దేశభక్తి కలిగిన ప్రతి పౌరుడు తమ తమ ప్రాంతాల్లో తిరంగా ర్యాలీలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిర్వహించే ర్యాలీలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, కార్యక్రమ వివరాలు, రూట్ సమాచారం పంపించాలని కోరారు. దేశభక్తి, ఐక్యత, శాంతి, జాతీయ గర్వాన్ని చాటిచెప్పే ఈ మహా ఉద్యమంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని, ప్రతి వాహనంపై జాతీయ పతాకం రెపరెపలాడేలా చేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. "ఒక జెండా -- ఒక దేశం -- ఒక గర్వం" అనే నినాదంతో నిర్వహించే ఈ తిరంగా ర్యాలీ దేశవ్యాప్తంగా విశేష స్పందన పొందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీసీ రక్షణ చట్టంపై కీలక ముందడుగు

## ముసాయిదా బిల్లుకు న్యాయశాఖ ఆమోదం

## చట్టం, రాజ్యాంగానికి అనుగుణంగా ఉందన్న న్యాయశాఖ

## శాసన నిర్మాణ సూత్రాలకు అనుగుణంగానే ముసాయిదా

## త్వరలోనే శాసనసభలో ప్రవేశపెట్టి తీర్మానించనున్న ప్రభుత్వం



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా బీసీల హక్కులు, సంక్షేమానికి మరింత చట్టబద్ధ రక్షణ కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. బీసీ రక్షణ చట్టం రూపకల్పనకు సంబంధించిన ముసాయిదా బిల్లుకు ఇప్పటికే న్యాయశాఖ ఆమోదం లభించడంతో ప్రక్రియ వేగం అందుకుంది. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా చర్యలు చేపడుతోంది. దీనికి అవసరమైన ప్రాథమిక కసరత్తును బీసీ సంక్షేమశాఖ అధికారులు పూర్తిచేసినట్లు సమాచారం. శాసనసభలో తీర్మానం అనంతరం ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించడంతో పాటు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు కూడా నివేదించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని బీసీ వర్గాలకు చట్టపరమైన రక్షణ కల్పించే కీలక చర్యగా దీనిని ప్రభుత్వం భావిస్తోంది.బీసీ రక్షణ చట్టంపై కీలక ముందడుగు ముసాయిదా బిల్లుకు న్యాయశాఖ ఆమోదం ఉమ్మడి జాబితా పరిధిలో చట్టం : ముసాయిదా బిల్లులో పొందుపరిచిన నిబంధనలను న్యాయశాఖ సమగ్రంగా పరిశీలించింది. చట్టంలోని అంశాలు రాజ్యాంగ నిబంధనలకు, శాసన నిర్మాణ సూత్రాలకు పూర్తిగా అనుగుణంగా ఉన్నాయని తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఈ బిల్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలోని నేర చట్టం, నేర విచారణ ప్రక్రియ, ఆర్థిక-సామాజిక ప్రణాళిక అంశాలకు సంబంధించినదిగా పేర్కొంటూ, ఇటువంటి చట్టాన్ని రూపొందించే అధికారం రాష్ట్ర శాసనసభకు ఉందని స్పష్టం చేసింది.అయితే సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులపై ప్రభావం చూపే విధానపరమైన అంశాలు ఇందులో ఉన్నందున, తుది నిర్ణయానికి ముందు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా సంప్రదించాలని న్యాయశాఖ సూచించింది. దీంతో అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి, జాతీయ బీసీ కమిషన్‌కు ప్రతిపాదనలు పంపేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది.బీసీ సంఘాలతో సంప్రదింపులు బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో అన్ని వర్గాల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ముసాయిదా బిల్లుపై మంత్రివర్గ ఉపసంఘం విస్తృతంగా చర్చించింది. త్వరలో బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి సూచనలు సేకరించనుంది. అలాగే బీసీ వర్గాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చట్టంపై సలహాలు, సూచనలు తీసుకోనుంది. ఆ సూచనల ఆధారంగా అవసరమైన మార్పులు, చేర్పులు చేసి తుది ముసాయిదాను సిద్ధం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.తుది రూపుదిద్దుకున్న బిల్లును రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. బీసీల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలుకు చట్టబద్ధ బలం చేకూర్చే కీలక చర్యగా ఈ బీసీ రక్షణ చట్టాన్ని ప్రభుత్వం ప్రచారం చేస్తుండగా, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03( వార్త సంధ్య) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం తొగ్రాయి గ్రామానికి చెందిన ఈదునేరు పద్మ తన భరత మరణించిన తర్వాత తన ఇద్దరు కుమారులు కోడలు అన్నం పెట్టడం లేదని తన భూమిని దౌర్జన్యంగా దున్నుకుంటు న్నారని తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీవో పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం గౌ రెడ్డి పేట గ్రామానికి చెందిన పద్మ తన భూమిలో కార్పొరేషన్ బోరింగ్ మంజూరు అయిందని, తనకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి విద్యుత్తులైన మోటర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా హార్టికల్చర్ అధికారికి రాస్తూ సోలార్ పంప్ సెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మంథని కు చెందిన ఆకుల సౌమ్య పట్టణంలోని పదవ వార్డు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్ట్ తనకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు తెలిపారు. పెద్దపల్లి మండలం రంగంపల్లికి చెందిన ఎం.జయశ్రీ తను బీఎస్సీ నర్సింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసానని, తనకు ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టు భర్తీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కు రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ బి. ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధాలకు చిరునామాగా మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్

## స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న పాత్రికేయులు



**మంథని, ఆగస్టు, 03( వార్త సంధ్య ) :** స్నేహం అనేది కేవలం ఒక అనుబంధం మాత్రమే కాదు... జీవితాంతం నిలిచే విశ్వాసానికి ప్రతీక అని చాటుతూ మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కొదారి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కేక్ కట్ చేసి ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆప్యాయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ మాట్లాడుతూ, చిన్నా--పెద్దా అనే భేదం లేకుండా ప్రతి పాత్రికేయుడిని సమానంగా గౌరవించే కుటుంబం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అని అన్నారు. స్నేహం అంటే కష్టసుఖాల్లో అండగా నిలవడం, తోటి మిత్రుడి బాధను తన బాధగా భావించడం, విజయాన్ని తన విజయంగా భావించి ప్రోత్సహించడం అని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలకు తావివ్వకుండా అందరినీ ఒకే కుటుంబ సభ్యులుగా కలుపుకొని ముందుకు సాగడం తమ క్లబ్ ప్రత్యేకత అని, ఇదే బంధం క్లబ్‌కు బలమని అన్నారు. అంతేకాకుండా, "ఈ స్నేహబంధమే మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌కు అసలైన బలం. సభ్యుల మధ్య ఉన్న పరస్పర గౌరవం, ఆత్మీయత, ఐక్యత, సేవాభావం వల్లే అతి తక్కువ కాలంలోనే క్లబ్ మంథని ప్రాంతంలో విశేష గుర్తింపు, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించింది. పాత్రికేయుల సంక్షేమంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే వేదికగా మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ నిలిచింది. ఈ గౌరవాన్ని నిలబెట్టుకోవడం ప్రతి సభ్యుడి బాధ్యత" అని మహావాది సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ ముఖ్య సలహాదారులు, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు మేడగోని రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ, "స్నేహం అనేది రక్తసంబంధం కాదు... హృదయాలను కలిపే పవిత్ర బంధం. నిజమైన స్నేహితుడు మన విజయాల్లో చప్పట్లు కొట్టేవాడు మాత్రమే కాదు, కష్టకాలంలో మన చేతిని పట్టుకొని నిలబెట్టే వ్యక్తి. పరస్పర గౌరవం, నమ్మకం, సహకారం ఉన్న చోటే నిజమైన స్నేహం వికసిస్తుంది. అలాంటి విలువలను ఆచరిస్తూ అందరినీ ఒకే కుటుంబంగా ముందుకు తీసుకెళ్తున్న మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ స్నేహబంధం చిరకాలం ఇలాగే కొనసాగాలని, పాత్రికేయుల మధ్య ఐక్యత మరింత బలపడాలని" ఆకాంక్షించారు. ఈ వేడుకలు స్నేహం, సహకారం, పరస్పర విశ్వాసం, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. పాత్రికేయుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం మరోసారి వెలుగులోకి వచ్చిందని సభ్యులు అభిప్రాయపడ్డారు. క్లబ్ సభ్యుల మధ్య ఉన్న సోదరభావం, ఒకరికి ఒకరు అండగా నిలిచే సంస్కృతి కారణంగానే మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ నేడు ప్రత్యేక గుర్తింపుతో ముందుకు సాగుతోందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని క్లబ్ మండల కన్వీనర్ ఏగోలపు సంతోష్ గౌడ్, మండల కో-కన్వీనర్ రామడుగు సాయి శ్రీనివాస్, ఎం.డి. సుభాన్, మంథని లక్ష్మణ్, మాదేశి శ్రావణ్ కుమార్, నాంపల్లి శ్రీనివాస్, కాసిపేట శ్రీకాంత్, రావుల రాజ్ కుమార్, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్ కృష్ణారెడ్డికి మరో మహిళతోనూ సన్నిహిత సంబంధం

## గదిలో లవ్‌లెటర్స్ లభ్యం

## ట్రైనీ ఐపీఎస్ కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరం

## కీలక ఆధారాలు సేకరించే పనిలో అధికారులు

## ఏపీకి చెందిన మరో మహిళతోనూ ఉదయ్‌కు రిలేషన్



జాతీయ పోలీస్ అకాడమీలో తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ట్రైనీ మహిళా ఐపీఎస్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారంలో మరిన్ని కీలక ఆధారాలు సేకరించేందుకు నిందితుడిని కస్టడీలోకి తీసుకోనున్నారు. ఉదయ్‌కృష్ణారెడ్డికి మరో మహిళతోనూ సన్నిహిత సంబంధం గదిలో లవ్‌లెటర్స్ లభ్యం మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో ఇటీవల ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు విచారణను వేగవంతం చేశారు. కర్ణాటకకు చెందిన మహిళా ట్రైనీ ఐపీఎస్ భర్త నుంచి వర్చువల్‌గా వాంగ్మూలం సేకరించారు. నిందితుడు మరో మహిళను వేధించినట్టు బాధితురాలు మౌఖికంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. మహిళా ట్రైనీ ఐపీఎస్ గదిలోకి బలవంతంగా చొరబడిన నిందితుడు, ఆమె ఫోన్ లాక్కొన్న మాట వాస్తవమనేని ఆధారాలు సేకరించారు. ఉదయ్ కృష్ణారెడ్డి అతి కోపం, విపరీత ప్రవర్తనతో శిక్షణలో కొంతమంది మనోవేదనకు గురైనట్లు సమాచారం. నిందితుడిని కస్టడీకి తీసుకొని మరికొన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు సిద్ధమైనట్టు తెలిసింది. ఉదయ్‌కృష్ణారెడ్డి గదిలో ప్రేమ లేఖలు ఏపీలోని ప్రకాశం జిల్లా ఊళ్లపాలెం నివాసి ఉదయ్ కృష్ణారెడ్డి సివిల్స్ పరీక్షకు సిద్ధమయ్యేందుకు హైదరాబాద్ వచ్చారు. ఆ సమయంలో అశోక్ నగర్‌లోని గదిలో ఉన్నారు. లైంగిక వేధింపుల కేసు దర్యాప్తులో సీన్ రీ కన్?స్ట్రక్షన్‌లో భాగంగా పోలీసులు అశోక్ నగర్‌లోని గదిలో సోదాలు నిర్వహించారు. ల్యాప్‌టాప్, సెల్ ఫోన్, ఇద్దరు వ్యక్తుల చేతిరాతతో ఉన్న రెండు ప్రేమ లేఖలు, గబ్ అని రాసిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ప్రేమలేఖలపై రాసిన పేర్ల ఆధారంగా ఆరా తీసిన పోలీసులకు కొత్త ఆధారం లభించింది. నిందితుడు ఉదయ్ కృష్ణారెడ్డికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ మహిళతో సన్నిహిత సంబంధం ఉన్న విషయం వెలుగులోకి వచ్చింది. సదరు మహిళకు 2014లో వివాహమైంది. దంపతుల మధ్య మనస్పర్థలు రావటంతో 2023లో భర్తకు దూరంగా కుమారుడితో కలిసి ఉంటున్నారు. చట్టప్రకారం విడాకులు తీసుకోలేదని సమాచారం. ఈ సమయంలో పరిచయమైన ఉదయ్ కృష్ణారెడ్డితో ఆమెకు స్నేహం కుదిరింది. హైదరాబాద్ వచ్చిన ఆమె కొంతకాలం ప్రైవేట్ సంస్థలో పని చేశారు. ఈ ఏడాది జనవరిలో ఉదయ్ కృష్ణారెడ్డి సూచనతో ఉద్యోగానికి రాజీనామా చేసి అశోక్ నగర్ లోని ఐఏఎస్ ఇనిస్టిట్యూట్‌లో కొలువులో చేరారు. ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఏర్పడ్డాక లివ్ ఇన్ రిలేషన్‌లో ఉందామని కృష్ణారెడ్డి కోరినా, చట్ట ప్రకారం విడాకులు రాకపోవటంతో ఆమె తిరస్కరించినట్టు సమాచారం.20 మంది నుంచి వాంగ్మూలాల సేకరణ : ఈ ఏడాది ఫిబ్రవరిలో అశోక్ నగర్‌లో ఉంటున్న ఈ మహిళను మహిళా ట్రైనీ ఐపీఎస్ కలిశారు. తాను కూడా ఉదయ్ కృష్ణారెడ్డితో సన్నిహితంగా ఉన్నానని, ఆయన తనపై దాడి చేయటమే కాకుండా విపరీత ప్రవర్తనతో ఇబ్బంది పెడుతున్నాడంటూ బాధను పంచుకున్నట్లు తెలిసింది. ఇది తెలిసిన సదరు మహిళ అప్పటి నుంచి నిందితుడితో దూరంగా ఉంటున్నట్టు పోలీసుల విచారణలో గుర్తించారు. ఈ కేసులో పోలీసులు సుమారు 20 మంది నుంచి వాంగ్మూలం సేకరించినట్లు సమాచారం.

# నకిలీ బంగారంతో బ్యాంకులకు టోకరా

## నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

## నకిలీ బంగారంతో బ్యాంకులను మోసం చేస్తున్న ముఠా అరెస్ట్

## రాగి నగలకు బంగారం పూత పూసి బ్యాంకులను ఏమార్చిన ముఠా

## బాధితుని ఫిర్యాదుతో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



కూటికి ఎంత పేదోడైనా ఇసువంతైనా బంగారం కొనాలి అంటారు. ఎందుకంటే అత్యవసర పరిస్థితుల్లో దాన్ని మించిన ఆపద్బాంధవుడు మరొకరు ఉండరని అర్థం. అందుకే చాలామంది ఏ చిన్న అవసరం వచ్చినా బయట అప్పులు చేయకుండా ఇంట్లో బంగారాన్ని తాకట్టు పెట్టి కాలం వెళ్లదీస్తారు. అలా ఓ వ్యక్తి తన వద్ద ఉన్న బంగారాన్ని వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టాడు. బ్యాంకులు వేసే వడ్డీలు అతనికి ఎప్పుడూ భారం కాలేదు. పైగా బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టడమే తన ప్రవృత్తిగా మార్చుకున్నాడు. ఇంతకీ అతనెందుకు అదే పనిగా పుత్తడి తాకట్టు పెడుతున్నాడు. అతను చేసే మాయాజాలమేంటి.బంగారం తయారీ ఇటీవల బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారాన్ని కాజేస్తున్న ఇంటిదొంగల చేతివాటం వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. బంగారం తాకట్టు పెట్టాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటువంటిది ఓ వ్యక్తి మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరించాడు. తులాల కొద్దీ బంగారం ఇట్టే తాకట్టు పెట్టేవాడు. ఒక్కడికే పదే పదే లోన్లు అంటే ఇవ్వరు కదా అందుకే తన కోసం అనుచరులను నియమించుకున్నాడు. వారితో పెద్ద నెట్‌వర్క్ తయారు చేశాడు. అవసరమున్నప్పుడల్లా ఒక్కొక్కరి ద్వారా తన వద్ద ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టించి డబ్బులు పొందేవాడు. ఆ బంగారాన్ని కూడా స్వయంగా తానే తయారు చేసేవాడు అసలేంటీ ఈ మర్మం.నకిలీ బంగారంతో బ్యాంకులకు టోకరా నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు బంగారంతో మాయం బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించేందుకు మేము అండగా ఉంటామంటూ ఎన్నో వ్యాపార సంస్థలు పుట్టుకొచ్చాయి. అలా తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించే ఓ గోల్డ్ కంపెనీకి ఊహించని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. మా వద్ద మీ 52 తులాల బంగారం ఉంది దానిని వేలం వేస్తామంటూ బ్యాంకు వాళ్లు బెదిరిస్తున్నారు. మీరే మమ్మల్ని ఆదుకోవాలి అంటూ ఓ వ్యక్తి వారిని కోరాడు. అది నమ్మిన ఆ సంస్థ డబ్బులు కట్టి బంగారం విడిపించింది. కొద్ది దూరం ఆ సంస్థ సిబ్బందితోనే వచ్చిన వ్యక్తి మధ్యలోనే బంగారంతో మాయమయ్యాడు. మోసపోయానని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన పోలీసులు అసలు కథ తెలుసుకుని ఆశ్చర్యపోయారు."రామ్ చందర్ నకిలీ బంగారంపై పూత పూయించి ఎవరికైతే ఆర్థిక ఇబ్బందులు ఉంటాయో వారిని ఏజెంట్లుగా పెట్టుకుంటాడు. ఇప్పటివరకు కారేపల్లిలో 30 మంది ఏజెంట్లను పెట్టుకున్నాడు. ఇతను గోల్డ్ ఇచ్చి ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్‌సంస్థలలో వారు లోన్‌తీసుకునేలా చేస్తాడు. వారికి నామినల్ గా కొంత నగదు ఇచ్చి మిగిలిన మొత్తాన్ని రాంచందర్ తీసుకుంటాడు" సాగర్,కారేపల్లి సీఐ గిల్ట్ నగలు తాకట్టు రామ్‌చందర్ అనే వ్యక్తి ఈజీ మనీ కోసం బ్యాంకులను బురిడీ కొట్టించేందుకు పెద్ద పన్నాగం పన్నాడు. రాగితో గిల్టు నగలు తయారు చేసి దానిపై బంగారం పూత పూయించేవాడు. అవి నిజమైనవే అనుకునేంతగా వాటికి మెరుగులు దిద్దేవాడు. అలా తయారు చేసిన గిల్ట్ నగలను బ్యాంకులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టేవాడు. ప్రతిసారీ తానే లోన్లు తీసుకుంటే అనుమానం వస్తుందని తన కింద పెద్ద నెట్ వర్క్‌ను తయారుచేసుకున్నాడు. డబ్బు అవసరాలున్న అమాయకులకు ఆ బంగారం ఇచ్చి వారి వివరాలతో రుణం పొందేవాడు. వచ్చిన దాంట్లో వారికి వాటా ఇచ్చేవాడు. నకిలీ బంగారం తాకట్టుపై ఎప్పుడూ ఎక్కడా ఫిర్యాదులు రాకుండా రామ్‌చందర్ జాగ్రత్తపడ్డాడు. తాజాగా నమోదైన కేసుతో తీగలాగితే డొంక కదిలినట్టుగా అతని గుట్టంతా బయటపడింది.బంగారం, డబ్బు కాజేయాలని ఇల్లందులో సునీల్ అనే వ్యక్తి ద్వారా తాకట్టు పెట్టిన 52 తులాల నకిలీ బంగారాన్ని సదరు బ్యాంకు సిబ్బంది గుర్తించారు. డబ్బులు చెల్లించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రామ్‌చందర్ మరో ఎత్తుగడ వేశాడు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ సంస్థను సంప్రదించి బంగారం, డబ్బు కాజేయాలని చూశాడు. కానీ చివరకు ప్లాన్ బెడిసి కొట్టి కటకటాలపాలయ్యాడు. తాకట్టు పెట్టగా వచ్చిన సొమ్మును నిందితుడు తన జల్సాల కోసం ఉపయోగించేవాడని విచారణలో తేలింది.రామ్‌చందర్, సునీల్ తోపాటు మరో ముఠా సభ్యుడిని అరెస్ట్ చేసిన పోలీసులు పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈజీమనీ కోసం ఎన్ని అడ్డదారులు తొక్కినా చివరకు కటాకటాలపాలవ్వాల్సిందే అనడానికి ఈ ఘటనే నిదర్శనం.

## ఈ టైమ్‌లో నడిస్తే బరువు ఇట్టే తగ్గుతారు

వరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్




చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసు కుందాం ఆరోగ్యంగా ఉండడానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణలు. ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి వాకింగ్ ఎంతగానో సాయపడుతుందని చెబుతున్నారు. ఎవరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్ చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..మార్నింగ్ వాక్ రక్త ప్రసరణను మెరుగుపరిచి.. అధిక రక్తపోటును తగ్గిస్తుందని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇంకా ఎక్కువ శారీరక శ్రమ లేకుండానే గుండె కండరాలను బలోపేతం చేస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఉదయాన్నే నడవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుందని వివరిస్తున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 30 నిమిషాలు నడిస్తే బెల్లీ ఫ్యాట్ ఈజీగా బర్న్ అవుతుంది. అలాగే జీర్ణక్రియ పనితీరు మెరుగుపడుతుందని అంటున్నారు.మార్నింగ్ వాక్ చేయటం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. దీంతోపాటు గుండెజబ్బులు, స్ట్రోక్స్ వంటి సమస్యల్ని కూడా దూరం చేసుకోవచ్చు అంటున్నారు. వాకింగ్‌తో బాడీలో కేలరీలు బర్న్ అవుతాయి. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఉదయాన్నే నడిస్తే శక్తి పెరుగుతుంది. బాడీతో పాటు మైండ్ రీఫ్రెష్ అవుతుంది. యాక్టివ్‌గా ఉంటారు.

## బీర్ లవర్స్ ఇది మీ కోసమే
## చల్లటి బీర్లు తెగ తాగేస్తున్నారా.. మీ బాడీ షెడ్డుకే



చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఆ వివరాలు ఇలా..చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. చల్లటి బీరు నోట్లో పడగానే హుషారు ఎక్కువై టెంపరేచర్లు పడిపోయిన ఫీలింగ్ వచ్చేస్తుంది. ఇలా వేసవికాలంలో బీర్లను మంచినీళ్లలో లేపడం మద్యం ప్రియులకు అలవాటైన పని. ఇక యువతరం గురించి అయితే చెప్పాల్సిన పనిలేదు. చల్లటి బీర్ల కోసం కొన్ని కిలోమీటర్లు వెళ్లి అయిన తెచ్చుకుంటారు. అసలే 40 డిగ్రీలు దాటుతున్న ఈ ఎండల్లో చల్లటి బీరు తాగడం మంచిదేనా.? ఒకవైపు ఎండలు మండిపోతుంటే చల్ల చల్లని బీరును శరీరంలోకి పంపించడం ఎంతవరకు సేఫ్.? టెంపరేచర్లు హెవీగా ఉన్నప్పుడు చల్లని బీర్ తాగడం వల్ల ఆరు రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## మరణం తర్వాత ఆత్మ ప్రయాణం
## ఎలా ఉంటుందో తెలుసా..?



గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా మన జీవిత ప్రయాణాన్ని ఎలా పవిత్రంగా మార్చుకోవాలో కూడా మార్గదర్శనం దచేస్తుంది. మరణం తర్వాత ఆత్మ పరిస్థితి, కర్మ ఫలితాల గురించి గరుడ పురాణంలో వివరించబడింది. జీవితం సార్థకం కావాలంటే ధర్మబద్ధంగా ఉండాలని గరుడ పురాణం స్పష్టంగా చెబుతుంది.గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా.. ఆధ్యాత్మిక శాంతిని పొందడానికి కూడా ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. మరణం తర్వాత నిజం ఏంటి, అబద్ధం ఏంటి అనే విషయాలను ఇది స్పష్టంగా తెలియజేస్తుంది. గరుడ పురాణం మరణం తర్వాత జరిగే విషయాలను, కర్మ ఫలాలను, జీవితం అసలైన ఉద్దేశాన్ని వివరంగా తెలిపింది. సరైన ప్రవర్తన అవసరమని, ధర్మ మార్గాన్ని అనుసరించాలని గరుడ పురాణం చెప్పింది. గరుడ పురాణంలోని ముఖ్యమైన విషయం ఏంటంటే.. మనిషి తన జీవితంలో పొందిన అనుభవాల ద్వారానే మరణానంతర జీవితాన్ని కూడా అర్థం చేసుకోగలడు.

## బార్లీ నీళ్లతో బీపీ, షుగర్ కంట్రోల్ ఇంకా బోలెడు
## బెనిఫిట్స్ తెలిస్తే అసలే వదిలిపెట్టరు..!



ఎండలు మండిపోతున్నాయి. మండుతున్న ఎండలకు ఉక్కపోత, డీహైడ్రేషన్ వంటివి సమస్యలు ప్రతి ఒక్కరినీ ఇబ్బందిపెడుతుంటాయి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు ఎక్కువగా చల్లనీ పానీయాలు, కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీళ్లు, మజ్జిగ వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే, వేసవిలో బార్లీ నీళ్లు కూడా అద్భుతంగా ఔషధంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎండలకు శరీరంలో నీరు ఆవిరైపోయి డీహైడ్రేషన్ కు గురయ్యేవారికి బార్లీ నీరుతో ఉపశమనం కలుగుతుంది. యాంటి ఆక్సిడెంట్ లు, పోషకాలు బార్లీ నీటిలో అధికంగా ఉంటాయి. బార్లీ నిటి ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది. బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది.బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు. బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు.బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది. బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది.అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది.

# రాజస్థాన్‌లోని టోంక్.. ఫ్యామిలీ టూర్‌కి బెస్ట్.. ఏమి చూడాలంటే







జైపూర్ నగరానికి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం, టోంక్ రాజస్థాన్‌లోని అత్యంత ఆసక్తికరమైన ప్రదేశాలలో ఒకటి. పాత హవేలీలు, మసీదులకు ప్రసిద్ధి చెందింది. 17వ శతాబ్దంలో స్థాపించబడిన టోంక్ పట్టణం అనేక భవనాలు, మసీదులు. బ్రిటిష్ వలస భవనాలకు ఆతిథ్యమిచ్చింది. ఈ క్రాస్-సాంస్కృతిక పట్టణం రాజ్‌పుత్ భవనాలు, ముస్లిం వాస్తుశిల్పాల మిశ్రమం, ఇది ఈ పట్టణాన్ని ఇతరుల నుండి వేరు చేస్తుంది. సాంస్కృతిక వారసత్వం మరియు అద్భుతమైన నిర్మాణాలతో సమృద్ధిగా ఉన్న టోంక్ ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది.హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది.

1 / 5

బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం చహమనా పాలకుడు విగ్రహరాజా %×ఎ% చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజే నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.బిసాల్దియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం %శూ.ఐ%.లో చహమనా పాలకుడు విగ్రహరాజా చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజ ే నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.



2 / 5

డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.

3 / 5

జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది.



ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.

4 / 5

హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.హదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.

# సెకండ్ హ్యాండ్ కారు తీసుకొంటున్నారు ముందుగా ఇవి తెలుసుకోండి..!



సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు. ఈ టిప్స్ తెలుసుకొని ఆచరిస్తే సమస్య నుంచి బయటపడవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.



## ఈసారి ఇలా చేసి చూడండి
## మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు

ఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి. తర్వాత ఉప్పు వేసిన నీటిలో కొంతసేపు ఉంచాలి. ఇది కాకరకాయలో ఉండే చేదును కొంతమేర తగ్గిస్తుంది. ఆపై కాకరకాయ తొక్కను తీసి చిన్న గుండ్రని ముక్కలుగా కట్ చేసుకోవాలి. విత్తనాలను తీసేయాలి. తరువాత ఉల్లిపాయను కూడా కాకరకాయ పరిమాణానికి సమానంగా చిన్న ముక్కలుగా కోయాలి. ముక్కలు ఒకే సైజులో ఉండేలా చూసుకోవడం ముఖ్యం తద్వారా మిశ్రమం బాగా కలుస్తుంది. దీఇప్పుడు కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలను నీటిలో వేసి సుమారు రెండు నిమిషాలు మరిగించాలి. మరిగిన తర్వాత కాకరకాయ మెత్తబడుతుంది. వెంటనే గ్యాస్ ఆపి, మిశ్రమాన్ని పక్కకు పెట్టి చల్లబరచాలి. చల్లబడ్డాక ఒక పాన్ తీసుకుని అందులో నూనె వేసి బాగా వేడి చేయాలి. నూనె వేడయ్యాక కాకరకాయ ముక్కలు వేసి జీలకర్ర జత చేయాలి. కొద్దిగా పసుపు కూడా వేసి కలిపి మిశ్రమం నూనె పసుపు రంగులోకి మారే వరకు వేయించాలి. కాకరకాయ కూరను మరింత రుచిగా చెయ్యడానికి ఉడికించిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు ఒక గిన్నెలో వేసుకొని కొంచెం నూనెలో మధ్య మంట మీద వేయించాలి. తర్వాత వేయించిన



సోంపు పొడి, జీలకర్ర పొడి, కొత్తిమీర పేస్ట్, కారం కూడా వేసి కలపాలి. దీనివల్ల కూరకు మంచి వాసన వస్తుంది. ఇప్పుడు రుచికి సరిపడా ఉప్పు వేయాలి. కొంచెం అమ్చూర్ పొడి కూడా వేసి బాగా కలపాలి. అన్ని కలిసిన తర్వాత కొద్దిగా చక్కెర వేసి కలిపితే కాకరకాయ కొంచెం తియ్యగా కూడా ఉంటుందిఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి.

# మినిమమ్ బ్యాలెన్స్ లేకుండానే సేవింగ్స్ అకౌంట్

**ఏ బ్యాంకులోనైనా ఓపెన్ చేయొచ్చు**

**"బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్" ఖాతా గురించి మీకు తెలుసా**

**అకౌంట్‌తో పలు లాభాలు, కొన్ని పరిమితులు**



"మినిమం బ్యాలెన్స్".. ఈ పేరు వినగానే బ్యాంకు ఖాతానే గుర్తొస్తుంది అందరికీ. సదరు బ్యాంకు విధించే పెనాల్టీలే మదిలో మెదులుతాయి. అయితే, కనీస నిల్వ అనేది మెయింటెయిన్ చేయాల్సిన అవసరం లేని సేవింగ్స్ ఖాతా కూడా ఉందని మీకు తెలుసా జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ అకౌంట్ కోరుకునేవారికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన "బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్"(బీఎస్‌బీడీ)" అకౌంట్ ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయం అని చెప్పాల్సిందే. కేవలం ఆధార్, పాన్ కార్డ్ లేదంటే ఫామ్-60తో రూపాయి కూడా డిపాజిట్ లేకుండానే జీరో బ్యాలెన్స్ ఖాతాను ఈజీగా ఓపెన్ చేయొచ్చు. ఈ ఖాతా తెరవడానికి ప్రత్యేకంగా ఏజ్ లిమిట్ కూడా ఏమీ లేదు. ఏ వయసు వారైనా, ఎంత ఆదాయం ఉన్నవారైనా దీనికి అర్హులే. అయితే, పలు లాభాలతోపాటు కొన్ని పరిమితులు కూడా ఈ అకౌంట్‌లో ఉన్నాయని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. ఖాతాదారునికి కలిగే ప్రయోజనాలు మీ అకౌంట్‌లో ఒక్క రూపాయి లేకపోయినా బ్యాంకులు ఎలాంటి పెనాల్టీ విధించవు దీనికి వార్షిక నిర్వహణ రుసుము వంటివి ఏమీలేని బేసిక్ రూపే ఏటీఎమ్ కార్డ్ లభిస్తుంది బ్యాంకు కౌంటర్ లేదా ఏటీఎమ్ మెషీన్ల ద్వారా నెలలో ఎన్ని సార్లయినా, ఎంత మొత్తమైనా డిపాజిట్ చేసుకోవచ్చు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, గ్యాస్ సబ్సిడీ, పెన్షన్లు, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ ఆర్థిక పథకాలకు ఈ అకౌంట్ లింక్ చేసుకోవచ్చు. ఆ డబ్బులు నేరుగా ఈ ఖాతాలో జమవుతుంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఉచిత ఎస్ఎమ్ఎస్ అలర్ట్స్ వంటి సదుపాయాలు కూడా లభిస్తాయి. పరిమితులు ఇవీ డబ్బు విత్‌డ్రా విషయంలో పరిమితులు ఉన్నాయి. బ్యాంక్ కౌంటర్, ఏటీఎమ్ ద్వారా డబ్బు తీసుకోవడం కావచ్చు.. ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్, పేమెంట్స్ చేయడం కూడా కావచ్చు.. ఇవన్నీ కలిపి గరిష్ఠంగా మీ ఖాతా నుంచి ఒక నెలలో నాలుగు సార్లు మాత్రమే ఉచితంగా డబ్బులు తీసుకోవడానికి వీలవుతుంది. నాలుగు ఫ్రీ విత్‌డ్రాయల్స్ దాటిన తర్వాత చేసే ప్రతీ అదనపు లావాదేవీపై బ్యాంకులు ప్రత్యేక ఛార్జీలు విధిస్తాయి. అవి సుమారు రూ.15 నుంచి రూ.20 వరకు ఉండొచ్చు. జీఎస్టీ అదనం. అకౌంట్ ఉన్న వ్యక్తికి అదే బ్యాంకులో రెగ్యులర్ సేవింగ్స్ అకౌంట్ ఉండటానికి వీల్లేదు. ఒకవేళ ఇప్పటికే ఆ ఖాతా ఉంటే.. బీఎస్‌బీడీ అకౌంట్ ఓపెన్ చేసిన 30 రోజుల్లోగా మూసివేయాల్సి ఉంటుంది. బీఎస్‌బీడీ ఖాతాదారులకు ఫ్రీ చెక్ బుక్, క్రెడిట్ కార్డ్ వంటి సేవలు దాదాపుగా ఉండవు. కొన్ని బ్యాంకులు చెక్ బుక్ అవకాశం కల్పించినప్పటికీ ఏడాదికి 10 నుండి 25 చెక్కులను మాత్రమే ఉచితంగా అందిస్తాయి. ఆ తర్వాత చెక్స్ అవసరమైతే వాటికి ప్రత్యేక ఛార్జీ ఉంటుంది. సాధారణ పౌరులు ప్రభుత్వ సబ్సిడీలు పొందడానికి, డబ్బులు పొదుపు చేసుకోవడానికి ఈ ఖాతా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి లాభదాయకంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# నోట్ల తయారీకి ఎంత ఖర్చవుతుంది ప్లాస్టిక్ నోట్లతో వేల కోట్లు ఆదా

**తడిసినా పాడవవు, నకిలీ కరెన్సీకి చెక్**

**ఎక్కువ కాలం మన్నిక ఉండేలా పాలిమర్/ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను తెచ్చేందుకు ప్లాన్ చేస్తున్న ఆర్బీఐ**

**భారీగా తగ్గనున్న నోట్ల ముద్రణ ఖర్చులు . నకిలీ నోట్లకు కూడా చెక్**






మన జేబుల్లో ఉండే కరెన్సీ నోట్లు నీటిలో తడిసిపోయి పాడైపోవడం లేదా నలిగిపోయి చిరిగిపోవడం, మురికిపట్టి చెల్లకుండా పోవడం మనం తరచుగా చూస్తుంటాం. కానీ త్వరలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించబోతోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ దేశంలో ప్లాస్టిక్/పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ప్రత్యేకమైన, అత్యంత బలమైన పాలిమర్ ఫిల్మ్‌తో ఈ నోట్లను తయారు చేయనున్నారు. తొలి దశలో ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్) రూ. 10, రూ. 20 విలువ గల నోట్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. తక్కువ విలువ కలిగిన ఈ కరెన్సీ నోట్లు ఎక్కువగా తరచుగా చేతులు మారడం వల్ల చాలా త్వరగా చిరిగిపోవడం లేదా మురికిపట్టి పాడవుతుంటాయి. అందుకే మొదట ఈ నోట్లనే పాలిమర్ రూపంలో విడుదల చేసి, వాటి పనితీరును పరీక్షించాలని ఆర్బీఐ భావిస్తోంది.ప్రస్తుతం మన దేశంలో చలామణిలో ఉన్న నోట్లను సాధారణ కాగితంతో కాకుండా 100 శాతం కాటన్ ఫైబర్‌తో (పత్తి) తయారు చేస్తున్నారు. అయితే ఇవి త్వరగా పాడవుతుండటంతో ఆర్బీఐ ఏటా సగటున 2 వేల కోట్లకుపైగా కొత్త నోట్లను ముద్రిస్తోంది. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో పాత నోట్ల స్థానంలో దాదాపు 1200 కోట్లకుపైగా కొత్త నోట్లను ప్రెస్‌లలో ముద్రించింది. ఇందుకోసం ఆర్బీఐ ఏకంగా రూ. 6373 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 2300 కోట్లకుపైగా పాడైపోయిన నోట్లను ఆర్బీఐ గుర్తించింది.ఏ నోటు ముద్రించేందుకు ఎంత ఖర్చు నోటు విలువ ఆధారంగా (డినామినేషన్) ఒక్కో నోటు ముద్రణ ఖర్చు మారుతూ ఉంటుంది. ఆర్బీఐ డేటా ప్రకారం ఉదాహరణకు రూ. 10 నోటు ముద్రణకు 96 పైసలు ఖర్చవుతుంది. అదే విధంగా రూ. 20 నోటుకు 95 పైసలు, రూ. 50 విలువైన నోటుకు రూ. 1.13 ఖర్చవుతుంది. రూ. 100 నోటుకు రూ. 1.77, రూ. 200 కరెన్సీ నోటు ముద్రణకు రూ. 2.37, రూ. 500 నోటు ప్రింటింగ్‌కు రూ. 2.29 నుంచి రూ. 2.57 వరకు వెచ్చించాల్సి వస్తుంది. ప్లాస్టిక్ నోట్ల ప్రయోజనాలేంటి కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ (పాలిమర్) నోట్లతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. నీటిలో తడిసినా, పొరపాటున ఉతికినా ఇవి పాడవవు. చిరిగిపోవడం లేదా మురికి పడటం చాలా తక్కువగా ఉంటుంది. సాధారణ కాగితపు నోట్ల కంటే పాలిమర్ నోట్లు 3 నుంచి 4 రెట్లు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. దాదాపు 5-7 సంవత్సరాల వరకు ఉంటాయని చెబుతున్నారు. ప్లాస్టిక్ నోట్ల ముద్రణకు ప్రారంభంలో ప్రతి నోటుకు రూ. 2 నుంచి 6 రూపాయల వరకు ఖర్చయినప్పటికీ, ఇవి ఎక్కువ కాలం మన్నికగా ఉండటం వల్ల పదే పదే కొత్త నోట్లు ముద్రించాల్సిన అవసరం తగ్గుతుంది. దీని వల్ల ఆర్బీఐకి ఏటా సుమారు రూ. 6 వేల కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. ఇలా దీర్ఘకాలంలో కరెన్సీ నిర్వహణ వ్యయం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి.నకిలీ నోట్లకు చెక్ పాలిమర్ నోట్లను ఆర్బీఐ అత్యాధునిక భద్రతా ఫీచర్లతో తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌పరెంట్ విండోస్, క్లిష్టమైన హోలోగ్రాఫిక్ డిజైన్లు, మైక్రో ప్రింటింగ్, ప్రత్యేక సిరా సాంకేతికతను ఉపయోగిస్తారు. వీటిని కాపీ కొట్టి నకిలీ నోట్లను సృష్టించడం కూడా కేటుగాళ్లకు దాదాపు అసాధ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా దేశంలోని 4 ప్రధాన ప్రెస్‌లలో కరెన్సీ ముద్రిస్తుంది. మహారాష్ట్రలోని నాసిక్, మధ్యప్రదేశ్‌లోని దేవాస్, కర్ణాటకలోని మైసూర్, బెంగాల్‌లోని సాల్బోని ఇందులో ఉన్నాయి. వీటిల్లో నాసిక్, దేవాస్ కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండగా, మైసూర్, సాల్బోని ప్రెస్‌లు ఆర్బీఐ అనుబంధ సంస్థ బీ-ఆర్‌బీఎన్ఎంపీఎల్ నిర్వహిస్తోంది. దాదాపు 60 దేశాల్లో వినియోగం ప్రస్తుతం ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, యూకే, రొమేనియా, వియత్నాం, మాల్దీవులు, పపువా న్యూగినియా, బ్రూనై, వనౌటు సహా దాదాపు 60 దేశాలు పూర్తిగా లేదా పాక్షికంగా ఈ పాలిమర్ నోట్లను వినియోగిస్తున్నాయి. ఒమన్ కూడా ఇటీవల ఒక రియాల్ పాలిమర్ బ్యాంక్ నోట్లను ఇష్యూ చేసింది. ఇక మన దగ్గర 2012లోనే యూపీఏ హయాంలో ఈ నోట్లు తెచ్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. కొచ్చి, మైసూర్, భువనేశ్వర్, శిమ్లా, జైపూర్ నగరాల్లో 100 కోట్లకుపైగా రూ. 10 ప్లాస్టిక్ నోట్ల పైలట్ ప్రాజెక్టును యూపీఏ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏటీఎం యంత్రాలు వీటిని గుర్తించడంలో ఎదురైన సాంకేతిక సమస్యలు, ఇతర ఇబ్బందుల కారణంగా ఇది అమల్లోకి రాలేదు.

# మీ ఇంట్లో ఎమర్జెన్సీ ఫండ్ ఉందా

**ఇలా కూడబెట్టండి**

**కష్టకాలంలో ఆదుకునేది ఎమర్జెన్సీ ఫండ్ మాత్రమే**

**జమ చేయడానికి, దాచడానికి సూపర్ టిప్స్ చెబుతున్న నిపుణులు**



అవసరాలు చెప్పి వస్తాయా అందుకే, వాటిని ఆపలేకపోయినా, ఎదుర్కోవడానికి మాత్రం మనం సిద్ధంగా ఉండాలి. ఇందుకు మానసిక సన్నద్ధత రెండోదైతే, మొదటి మాత్రం డబ్బే అవును, ముందుగు మనీ సమకూర్చుకుంటే, ఆ తర్వాత మెల్లగా మనసును సంభాళించుకోవచ్చు. మరి, అత్యవసర సమయంలో ఆదుకునేందుకు మీ వద్ద ఎమర్జెన్సీ ఫండ్ ఉందా "లేదు" అంటే మాత్రం ఇప్పుడే కొద్ది కొద్దిగా పక్కన పెట్టడం మొదలు పెట్టండి. అకస్మాత్తుగా ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం పాలవడం, వ్యాపారాలు దెబ్బతినడం వంటి పరిస్థితుల్లో ఆదుకోవడానికి ముందే జాగ్రత్తగా దాచి పెట్టుకునే ప్రత్యేక నిధినే ఎమర్జెన్సీ ఫండ్ అంటారు. పొదుపు అంటే చాలా మంది ఇల్లు కొనడానికో, పిల్లల పెళ్లిళ్ల కోసమో, రిటైర్మెంట్ కోసమో అనుకుంటారు. కానీ, వాటన్నింటికంటే ముందుగా ఆదాయంలోంచి తీసి పక్కన పెట్టాల్సింది అత్యవసర నిధే అంటున్నారు నిపుణులు. ప్రస్తుత ప్రపంచంలో ఏ ఉద్యోగం ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి, ఏ అవసరం ఎప్పుడొస్తుందో అర్థంకాని పరిస్థితి. అందుకే, ఎలాంటి ఆదాయం లేకపోయినా కనీసం ఆర్నెల్ల పాటు ఇల్లు గడిచేంత డబ్బును ఎమర్జెన్సీ ఫండ్‌గా పక్కన పెట్టుకోవాలని సూచిస్తున్నారు. కేవలం రోజూవారి ఖర్చులే కాదు, ఇంటి అద్దె మొదలు, పిల్లల ఫీజులు, ఈఎంఐలు, ఇన్సూరెన్స్ ప్రీమియాలు ఇవన్నీ లెక్కలోకి తీసుకోవాలి. ఈ లోగా మరో ఉద్యోగం వెతుక్కోవడానికి సమయం లభిస్తుందని సూచిస్తున్నారు. ఆదాయం పెరుగుతుంటే చాలా మంది చేసే అతిపెద్ద తప్పు ఏంటంటే.. ఆదాయం పెరుగుతున్న కొద్దీ, ఖర్చులు కూడా పెంచుకుంటూ పోతారు. ఒక రూ. 50 వేలు దాచిపెట్టి, దాన్నే పర్మనెంట్ ఎమర్జెన్సీ ఫండ్ గా భావిస్తుంటారు. కానీ, ప్రతీఏటా ఆదాయం పెరుగుతున్నకొద్దీ ఎమర్జెన్సీ ఫండ్ పర్సెంటేజ్ కూడా పెంచుతూ పోవాలని సూచిస్తున్నారు. దీనినే 'డైనమిక్ ఎమర్జెన్సీ ఫండ్' అంటారు. కాలక్రమేణా మీ వయస్సు పెరిగే కొద్దీ, పిల్లలు పుట్టినప్పుడు, వారి చదువుల ఖర్చులు పెరిగినప్పుడు లేదా మీ జీవన ప్రమాణాలు మారినప్పుడు దానికి అనుగుణంగా మీ నెలవారీ ఖర్చులు కూడా ఆటోమేటిక్‌గా పెరుగుతాయి. ఖాళీ చేస్తే నింపాల్సిందే ఎమర్జెన్సీ వచ్చినప్పుడు ఫండ్‌లోంచి కొంత మొత్తం తీసి వాడుకుంటే, సాధ్యమైనంత త్వరగా దాన్ని నింపాల్సి ఉంటుంది. లేదంటే మరోసారి అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే తప్పకుండా నిధి ఎప్పుడూ నిండుగా ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే ఆ ఖాళీ భర్తీ చేసేంత వరకు మీ ఇతర ఖర్చులను తప్పకుండా తగ్గించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఎక్కడ దాచాలి ఇప్పటి వరకు చెప్పుకున్నవన్నీ ఎమర్జెన్సీ ఫండ్ ప్రాధాన్యతలు, దానివల్ల కలిగే లాభాలు. మరి, ఎంతో కొంత అత్యవసర నిధిని సిద్ధం చేసుకోవడం మొదలు పెట్టారనే అనుకుందాం. మరి, ఆ సొమ్మును ఎక్కడ దాచాలి అనేది అత్యంత కీలకమైన విషయం. ఎమర్జెన్సీ ఫండ్ అంటేనే, ఎప్పుడు కావాలంటే అప్పుడు చేతిలోకి రావాలి. కాబట్టి, అలా వెంటనే అందేంత దూరంలోనే ఆ డబ్బును దాచాలి. రియల్ ఎస్టేట్‌లోనో, బంగారంలోనో పెట్టుబడి పెడితే ఇబ్బందులు ఎదురవ్వొచ్చు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లలో పెట్టినా కూడా సమయానికి డబ్బులు విత్‌డ్రా చేసుకోలేము. అలాగనీ బీరువాలో డబ్బు దాచుకోవడం కూడా శ్రేయస్కరం కాదు. చోరీలు జరుగుతాయని కాకపోయినా, ఇంట్లోనే ఉన్నందున ప్రతీ చిన్న అవసరానికీ చెయ్యి వాటి మీదకే వెళ్లే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, బీరువా మనకు వడ్డీ కూడా ఇవ్వదు. మరి, ఏం చేయాలంటే, 3 పద్ధతుల్లో ఈ డబ్బును దాచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎర్జెన్సీ ఫండ్‌ను 3 భాగాలు చేయాలి. అందులో 30 శాతం డబ్బును సాధారణ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో ఉంచాలి. దీనివల్ల ఏటీఎం ద్వారా నిమిషాల్లోనే డ్రా చేసుకోవచ్చు. రెండోది ఫ్లెక్సిబుల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టాలి. వడ్డీ వస్తుంది,

# "ఇల్లు" అమ్మే ఆలోచనలో ఉన్నారా

**ఇలా చేస్తే "పన్ను" తగ్గించుకోవడానికి ఛాన్స్**




పాత అకౌంట్‌లను రద్దు చేయొద్దు పాత క్రెడిట్ అకౌంట్‌లను క్లోజ్ చేయడం వల్ల మీ సగటు క్రెడిట్ ఖాతా వయసు తగ్గిపోతుంది. ఇది మీ స్కోరును దెబ్బతీసే ఛాన్స్ ఉందంటున్నారు నిపుణులు. ఒకవేళ మీ పాత క్రెడిట్ కార్డుకు వార్షిక ఛార్జీలు లేకపోయినా, లేక చాలా తక్కువగా ఉన్నా దానిని రద్దు చేయకుండా ఉంచడమే బెటర్. అప్పుడప్పుడు చిన్నపాటి కొనుగోళ్లు చేస్తూ, వాటి బిల్లులను పూర్తిగా పే చేస్తూ, ఆ కార్డును చురుగ్గా ఉంచడం మేలు అంటున్నారు క్రెడిట్ రిపోర్టును చెక్ చేసుకోండి క్రెడిట్ నివేదికల్లో కొన్నిసార్లు సాంకేతికత తప్పిదాలు చోటుచేసుకోవచ్చు. ఉదాహరణకు, మీరు ఇప్పటికే పూర్తిగా క్లోజ్ చేసిన లోన్ అకౌంట్ ఇంకా కొనసాగుతున్నట్లు చూపించడం, లేదా బాకీ మొత్తం చెల్లించినప్పటికీ "బాకీ ఉన్నట్లు"గా చూపించడం వంటి తప్పులు దొర్లే ఛాన్స్ ఉంది. మీకు సంబంధం లేని లోన్స్ కూడా ఉండొచ్చు. కాబట్టి, అధికారిక బ్యూరోల నుంచి క్రమం తప్పకుండా మీ క్రెడిట్ రిపోర్ట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, పరిశీలించడం ద్వారా ఇలాంటి తప్పులను ముందే గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. ఏదైనా తప్పు మీ దృష్టికి వస్తే, సదరు క్రెడిట్ బ్యూరోకు అధికారికంగా ఫిర్యాదు చేసి, సరిదిద్దుకోవచ్చని చెబుతున్నారు. ముఖ్య గమనిక ఈ ఆర్టికల్‌లో తెలిపిన అంశాలు కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. కీలక ఆర్థిక నిర్ణయాలు తీసుకునే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది.

# జీతం వచ్చిన వెంటనే ఈ "7 పనులు" చేయండి

**భవిష్యత్ లో అప్పులకు 'నో' ఛాన్స్**

**నెలాఖరులో జీరో అవ్వకుండా ఉండాలంటే**

**"శాలరీ" రాగానే ఈ 7 సూత్రాలు పాటించాల్సిందే అంటున్న నిపుణులు**



జాబ్ చేస్తున్న ఎంతో మందికి జీతమే ఆధారం. చాలా తక్కువ మందికి మాత్రమే ఇతర ఆదాయ మార్గాలు ఉంటాయి. కరెంట్ బిల్లు నుంచి ఇంటి రెంట్ వరకు చాలా బిల్స్ శాలరీతోనే కట్టాల్సి ఉంటుంది. దాంతో ఎక్కువ మంది ఉద్యోగుల అకౌంట్?లో శాలరీ ఇలా రాగానే అలా అయిపోతుంది. అందువల్ల నెలాఖరులో ఖర్చులకు డబ్బులు ఉండవు. మీ జీతం కూడా అలా అకౌంట్?లో పడగానే ఇలా ఖర్చయిపోతుందా శాలరీ ఎంత వచ్చినా నెలాఖరుకు పైసా చేతిలో ఉండట్లేదా ఈసారి అలా జరగకుండా ఉండాలంటే ఈ 7 సూత్రాలు పాటించండని సలహా ఇస్తున్నారు ఆర్థిక నిపుణులు. మరి, అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. శాలరీ రివ్యూ ఈ నెల ఎంత జీతం వచ్చింది. ఎంత సేవ్ చేశాం. ఎక్కడ ఎక్కువగా ఖర్చు చేశాం. ఇలా రివ్యూ ఇచ్చుకుంటే నెక్ట్స్ మంత్‌లో డబ్బులు వేస్ట్ చేయకుండా జాగ్రత్త పడొచ్చని సూచిస్తున్నారు నిపుణులు. ఉదాహరణకు, మీరు ఒక నెలలో రెస్టారెంట్లకు ఎక్కువ ఖర్చు చేసినట్లయితే, నెక్ట్స్ మంత్‌లో ఆ ఖర్చును తగ్గించుకోవచ్చు.10 నుంచి 20 శాతం సేవింగ్స్ జీతంలో ముందు సేవింగ్స్‌కే ప్రియారిటీ ఇవ్వండి. శాలరీ ఎంత ఉన్నా అందులో నుంచి కనీసం 10 నుంచి 20 శాతం కచ్చితంగా సేవ్ చేసేలా ప్లాన్ చేసుకోండి. వీలైతే ఎక్కువ రిటర్న్‌లు వచ్చేలా పెట్టుబడి పెట్టడం చేయండని చెబుతున్నారు. బిల్స్ చెల్లించడం శాలరీ పడగానే విద్యుత్, ఇంటర్నెట్, ఈఎంఐ కట్టడం చేస్తే లేట్ ఫీజు చెల్లించాల్సిన అవసరసం ఉండదు. దాంతో స్ట్రెస్ కూడా తగ్గుతుంది. అలాగే స్కిల్ పెంచుకునేలా ఏవైనా కోర్సులపై కొంత మొత్తం ఖర్చు చేయడం మంచిదంటున్నారు. ఎమర్జెన్సీ ఫండ్ భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యల కోసం ముందుగానే కొంత మొత్తాన్ని దాచి పెట్టుకోవాలి. ఇది ఫ్యూచర్‌లో అత్యవసరంగా తలెత్తే ఆర్థిక సమస్యల నుంచి కాపాడుతుంది. వీలైతే ఆరు నెలల ఖర్చులకు సరిపోయేలా సేవ్ చేసుకుంటే ఇంకా మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. వడ్డీ ఎక్కువున్న అప్పులను ఫస్ట్ క్లియర్ చేసుకోవాలి మీరు ఏదైనా అప్పు తీసుకున్నట్లయితే అందులో ముందుగా వడ్డీ ఎక్కువున్న వాటిని తీర్చేయాలి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్, పర్సనల్ లోన్స్ వంటివి త్వరగా క్లియర్ చేసుకోవాలి. వీలైతే 50, 30, 20 పర్సంట్ రూల్‌ను ఫాలో అవ్వాలి. అంటే, 50 శాతం అవసరాలకు, 30 శాతం మన ఖర్చులకు, 20 శాతం పొదుపు, పెట్టుబడులకు శాలరీని డివైడ్ చేసుకుంటే మనీ సేవ్ అవుతుందంటున్నారు.ఇన్సూరెన్స్ చెక్ చేసుకోవాలి ఒకవేళ మీరు ఏదైనా ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకున్నట్లయితే వాటిని చెక్ చేయాలి. అంటే, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ రెన్యువల్ తేదీలు, అందులో కవర్ అయ్యే వ్యాధులు, క్లెయిమ్ ప్రాసెస్, నామినేషన్ వివరాలను రెగ్యులర్‌గా చెక్ చేసుకోవాలి.సెకండ్ ఇన్‌కమ్ కేవలం నెల జీతంపైనే ఆధారపడకుండా వేరే ఇన్‌కమ్ సోర్స్ వెతుక్కుంటే బెటర్. బిజినెస్, ఫ్రీలాన్సింగ్, ఆన్‌లైన్ మార్కెటింగ్, ఇన్వెస్టిమెంట్స్ వంటివి ప్లాన్ చేసుకోవాలి. ఇలా చేయడం ద్వారా అనుకోకుండా శాలరీ ఆగిపోయినప్పుడు కాస్త రిలీఫ్ ఉంటుందంటున్నారు.ఏదైనా ఉద్యోగం చేస్తూ ప్రతి నెలా శాలరీ వచ్చేవారు జీతం విషయంలో ఈ 7 సూత్రాలు పాటించడం ద్వారా భవిష్యత్‌లో ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూసుకోవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు.

# కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

**పెట్రోల్‌పై లీటర్‌కు రూ.5, డీజిల్‌పై రూ.3 కుదింపు**


**వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గించిన కేంద్రం**

**19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.183.50 తగ్గింపు**

**రూ.2,930కి తగ్గిన 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర**



వాణిజ్య, పారిశ్రామిక వినియోదారులకు కాస్త ఊరటనిచ్చే వార్త. 19 కేజీల కమర్షియల్ సిలిండర్‌పై రూ.183 తగ్గిస్తున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టి, ఎల్పీజీ సరఫరా మెరుగుపడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఫలితంగా దిల్లీలో ఒక్క సిలిండర్ రూ.2,930కి లభ్యంకానుంది. ఇన్నిరోజులు ఆ ధర రూ.3,113గా ఉంది. మరోవైపు ప్రైవేటు రంగ ఇంధన సంస్థ నయారా ఎనర్జీ కూడా పెట్రోల్‌పై లీటర్‌కు రూ.5, డీజిల్‌పై రూ.3 ధర తగ్గించింది.వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరల తగ్గింపుతో పాటు 5 కిలోల 'ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ' (ఖ్రీూ) సిలిండర్ ధరను కూడా రూ. 13 మేర తగ్గించాయి. ఈ సవరణ తర్వాత దిల్లీలో 5 కిలోల ఖ్రీూ సిలిండర్ రిటైల్ ధర రూ. 808.50గా ఉంది. ఇప్పటికే హోటళ్లు, రెస్టారంట్లు వంటి వాణిజ్య వినియోగదారులకు వంటగ్యాస్ సరఫరాపై విధించిన ఆంక్షలను కేంద్రం తొలగించింది. యుద్ధ సంక్షోభానికి ముందున్న స్థాయికి సరఫరాల్ని పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకుంది. దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తి పెరగడం, విదేశాల నుంచి దిగుమతి స్థాయిలు మెరుగుపడటం వంటి పరిణామాల నేపథ్యంలో ఆంక్షలను సడలించినట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఇప్పటికే పేర్కొంది.పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించిన నయారా ఎనర్జీ అమెరికా ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఇంధన ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ చమురు రిటైల్ సంస్థ 'నయరా ఎనర్జీ' పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా తగ్గించింది. లీటర్ పెట్రోల్‌పై 5రూపాయలు, డీజిల్‌పై 3రూపాయల చొప్పున తగ్గించింది. నయరా ఎనర్జీకి దేశవ్యాప్తంగా 7వేలకుపైగా పెట్రోల్ బంకులు ఉన్నాయి. స్థానిక పన్నుల ఆధారంగా కొత్త ధరలు అమల్లోకి వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గుజరాత్‌లోని వాడినార్‌లో ఏడాదికి 20మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన ఆయిల్ రిఫైనరీని నాయరా ఎనర్జీ నిర్వహిస్తోంది.ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లు ధరల యథాతథం అయితే, ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లు మాత్రం ధరలను యథాతథంగా ఉంచారు. భారతదేశంలోని లక్షకు పైగా ఇంధన కేంద్రాల్లో 90 శాతానికి పైగా వాటాను ప్రభుత్వ రంగ సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) కలిగి ఉన్నాయి. ఇవి మాత్రం ఎటువంటి సవరణను ప్రకటించలేదు.ఇంధన ధరలను పెంచిన తొలి రిటైలర్లలో నయారా పశ్చిమాసియా ఉద్రిక్తతలు చెలరేగి అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన తర్వాత ఇంధన ధరలను పెంచిన తొలి రిటైలర్లలో నయారా ఒకటి. మార్చి 26న ఇది పెట్రోల్ ధరను లీటరుకు రూ. 5, డీజిల్ ధరను లీటరుకు రూ. 3 పెంచింది. ఆ తర్వాత ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లు కూడా రంగంలోకి దిగారు. పెరిగిన అంతర్జాతీయ ముడి చమురు ధరలు, అధిక ఉత్పత్తి వ్యయాల నేపథ్యంలో మే నెలలో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు మొత్తం రూ. 7.50 చొప్పున పెంచారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో జెట్ ఫ్యూయల్ లేదా ఏటీఎఫ్ ధరలు దిగివస్తున్నాయి. లీటర్ ఏటీఎఫ్‌పై 5 రూపాయలు తగ్గించినట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. ఈ తగ్గింపుతో రాజధాని దిల్లీలో లీటర్ విమాన ఇంధనం ధర 110రూపాయలకు చేరినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియా సంక్షోభం తర్వాత జెట్ ఫ్యూయల్ ధరలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఏటీఎఫ్ ధరలు భారీగా పెరిగి ఆల్ టైమ్ రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరటంతో అక్కడి పరిస్థితులు ఇప్పుడు కాస్త సద్దుమణిగాయి. ఫలితంగా ఇంధన సరఫరా మెరుగుపడటంతో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి.




## మౌళి క్రైమ్ కామెడీకి ఇంట్రెస్టింగ్ టైటిల్

### వెరైటీ టైటిల్‌తో రాబోతున్న మైత్రీ మూవీ మేకర్స్..

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ మరో ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్' సినిమాతో విజయాన్ని అందుకున్న యువ నటుడు మౌళి తనూజ్ ప్రశాంత్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రానికి 'దొంగ నా కొడకా' అనే వినూత్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్టు తెలుస్తుంది.. ఈ చిత్రానికి నూతన దర్శకుడు శ్రీను కంబాల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న ఈ మూవీని క్రైమ్ కామెడీ జానర్‌లో తెరకెక్కిస్తున్నారు. వినోదంతో పాటు థ్రిల్లింగ్ అంశాలను కలగలిపిన కథతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు శ్రీను కంబాల ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. కథలో వచ్చే ట్విస్టులు, కామెడీ ట్రాక్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ కళాశాలలో ఘనంగా ఆవిష్కరించేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. యువతను ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఈ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టైటిల్ ప్రకటించకముందే సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చ జరుగుతుండగా, ఇప్పుడు 'దొంగ నా కొడకా' అనే టైటిల్ ప్రేక్షకుల్లో మరింత క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో సుష్మితా షెన్ కథానాయికగా నటిస్తోంది. హీరో-హీరోయిన్ల మధ్య వచ్చే వినోదభరితమైన సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని సమాచారం. సినిమాటోగ్రాఫర్ సూర్య బాలాజీ తన కెమెరాతో చిత్రానికి ప్రత్యేక విజువల్ టోన్ అందిస్తున్నట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలకు తగ్గట్టుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కథకు తగ్గట్టుగా నాణ్యమైన నిర్మాణ విలువలు, వినోదాత్మక స్క్రీన్‌ప్లే, విభిన్నమైన పాత్రలు సినిమాపై మంచి అంచనాలు పెంచుతున్నాయి. త్వరలోనే టైటిల్, ఫస్ట్‌లుక్ విడుదలతో పాటు సినిమా విడుదల తేదీ, టీజర్, ట్రైలర్ వంటి ఇతర వివరాలను కూడా చిత్ర బృందం ప్రకటించనుంది. వినూత్నమైన టైటిల్‌తో వస్తున్న 'దొంగ నా కొడకా' ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.

## చిరంజీవి, నాగార్జునతో మల్టీస్టారర్.. అనిల్ ప్లాన్ అదుర్స్

మల్టీ స్టారర్ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంటుంది. ఇద్దరు స్టార్ హీరోలు కలిసి నటిస్తే.. యావరేజ్ ఉన్నా సరే.. సినిమాను సూపర్ హిట్ చేస్తారు. అందుకే గతంలో ఎక్కువగా మల్టీస్టారర్ చిత్రాలు వచ్చేవి. ఈ మధ్య తెలుగు హీరోలంతా పాన్ ఇండియా సినిమాలపై ఫోకస్ పెట్టడం.. సోలోగా రాణించాలనే తపనతో మల్టీస్టారర్‌పై ఆసక్తి చూపించడం లేదు. అయితే స్టార్స్ కలిసి చేస్తే మాత్రం ఆ సినిమా చూడాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి ఇప్పుడు అదే చేయబోతున్నాడు. టాలీవుడ్ సీనియర్ హీరోలు మెగాస్టార్ చిరంజీవి, నాగార్జునలతో క్రేజీ సినిమా తెరకెక్కించబోతున్నాడట. అనిల్ రావిపూడి సినిమాలు ఎలా ఉంటాయో తెలిసిందే. స్టార్స్‌తో కూడా కామెడీ చేయించి హిట్ కొడతాడు. ఇప్పటికే చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణలతో బ్లాక్ బస్టర్ హిట్స్ తీశాడు. ఇప్పుడు ఆయన ఫోకస్ నాగార్జునపై పడింది. నాగార్జునతో సినిమా చేస్తానని అనిల్ ఎప్పటి నుంచో చెబుతున్నాడు. త్వరతోనే ఈ ప్రాజెక్ట్‌ని పట్టాలపైకి ఎక్కించబోతున్నాడు. ప్రస్తుతం నాగార్జున తన 10వ సినిమాలో బిజీగా ఉన్నాడు. ఇది పూర్తయిన తర్వాత అనిల్‌తో సినిమా చేస్తాడని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. అయితే తాజా సమాచారం ప్రకారం.. నాగార్జునతో సోలో సినిమా కాకుండా చిరంజీవిని కూడా కలిపి మల్టీస్టారర్ రూపొందించాలని అనిల్ ప్లాన్ చేస్తున్నాడట. ఇలా ఇద్దరూ కలిసి ఒకే సినిమాలో కనిపిస్తే అభిమానులకు అది నిజంగా పండగ అనే చెప్పొచ్చు. అంతేకాదు.. తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమాపై భారీ క్రేజ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.






## రామాయణంలో సీత పాత్ర వివాదం..

### సాయి పల్లవి పాత ఇంటర్వ్యూ వైరల్!

రామాయణంలో సీత పాత్రలో నటిస్తున్న సాయి పల్లవి ఎంపికపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. సీత పాత్రకు సాయి పల్లవిని ఎలా తీసుకున్నారంటూ కొందరూ కామెంట్లు చేస్తుండగా.. ఈ చర్చల మధ్య సాయిపల్లవి గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూ నెట్టింట వైరల్ అవుతోంది. సాంప్రదాయ రూపురేఖల గురించి కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, ఆమె నటనకు, సహజ సౌందర్యానికి మరికొందరు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో తన చిన్ననాటి మొటిమల సమస్య, ఫెయిర్‌నెస్ క్రీమ్ యాడ్ తిరస్కరించడం గురించి సాయి పల్లవి గతంలో చెప్పిన ఆసక్తికర విషయాలు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. సినిమాల్లోకి రాకముందు తనకు ఉన్న మొటిమలు, రోసిషియా సమస్య కారణంగా ఎంతో ఆందోళన చెందానని సాయి పల్లవి గతంలో తెలిపారు. 'ప్రేమమ్' సినిమా విడుదలకు ముందు నేను ఎన్నో ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు వాడాను. ముఖంపై మొటిమల వల్ల ఎంతో మానసిక వేదన అనుభవించాను. నలుగురిలోకి వెళ్లడానికి భయపడేదాన్ని. జనం నా కళ్లను కాకుండా నా మొటిమలనే చూస్తున్నారని బాధపడేదాన్ని అని ఆమె గుర్తుచేసుకున్నారు. అయితే 'ప్రేమమ్' చిత్రంతో ప్రేక్షకులు తనను ఉన్నట్లుగానే ఆదరించడంతో తనలో ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆమె చెప్పారు. సౌందర్య ప్రమాణాలు, రంగు వివక్షపై సాయి పల్లవి ఎప్పుడూ కఠినంగా వ్యవహరిస్తుంటారు. ఇందులో భాగంగానే రూ. 2 కోట్ల విలువైన ఫెయిర్‌నెస్ క్రీమ్ ఎండార్స్‌మెంట్ ఆఫర్‌ను ఆమె సున్నితంగా తిరస్కరించారు. సమాజంలో ఇటువంటి ప్రచారాలు యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆమె భావించారు. సమాజంలో రంగు ఆధారంగా ఎంతోమందిని చిన్నచూపు చూస్తున్నారు. అలాంటి ప్రమాణాలను నేను ప్రమోట్ చేయలేను అని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆమె పాత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్నాయి.

## 'ఎల్లమ్మ' అప్‌డేట్.. దేవి వింటేజ్ ఫస్ట్ లుక్




'బలగం' ఫేమ్ వేణు దర్శకత్వం వహిస్తున్న కొత్త సినిమా 'ఎల్లమ్మ'. ఎప్పటినుంచో సెట్స్ మీద ఉంది. ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ ప్రాజెక్టుతో హీరోగా పరిచయమవుతున్నాడు. కొన్నాళ్ల క్రితం గ్లింప్స్ లాంటి వీడియో రిలీజ్ చేశారు. తర్వాత నుంచి పూర్తిగా సైలెంట్ అయిపోయారు. మళ్లీ ఇన్నాళ్లకు మరో అప్‌డేట్ ఇచ్చేశారు. దేవిశ్రీ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా 'ఎల్లమ్మ' ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇందులో పార్సి అనే కుర్రాడిగా కనిపించబోతున్నాడు. క్లీన్ షేవ్ చేసిన లుక్‌లో దేవి డిఫరెంట్‌గా ఉన్నాడు. చెప్పాలంటే బయట కనిపించేదానికి సినిమాలో కనిపించే దానికి మొత్తానికి మార్చేసినట్లు తెలుస్తోంది. దిల్ రాజు ఈ చిత్రానికి నిర్మాత కాగా హీరోయిన్ ఎవరు? మిగతా నటీనటులు ఎవరనేది ఇంకా బయటపెట్టలేదు. రిలీజ్ ఎప్పుడనేది కూడా ప్రస్తుతానికి ఇంకా సస్పెన్స్.


The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.